E-Paper.prajagonthukadigital.net

# ప్రజా గొంతుక

సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ

డిజిటల్ పత్రిక

విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

సంప్రదించండి

9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 95 (కాంప్లిమెంటరీ కాపీ) 11-2 - 2024 పేజీలు : 14

Digital Edition






# కొందరే కాదు అందరూ బతకాలి

'2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి%--% ప్రజల ఆకాంక్షలు తీర్చడానికి వెనుకాడం

- 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 2,75,891 కోట్ల
- అంచనాలతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్
- ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు
- మూలధన వ్యయం 29,669 కోట్ల రూపాయలు
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.40,018 కోట్లు
- సాగుచేసేటోళ్లకే రైతు బంధు ఇస్తాం

-విద్యా, వైద్య రంగాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాం : బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

'2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో




ప్రవేశపెట్టారు.. రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధన వ్యయం 29,669 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. శాసన మండలిలో అసెంబ్లీ వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రతిపాదించి ప్రసంగించారు. శాసనసభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాతనే రాష్ట్రంలో కూడా పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించామన్నారు.

# కొందరే కాదు అందరూ బతకాలి

**'2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి%--% ప్రజల ఆకాంక్షలు తీర్చడానికి వెనుకాడం**

**- 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ. 2,75,891 కోట్ల**
**- అంచనాలతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్**
**- ఆరు గ్యారంటీలకు రూ.53,196 కోట్లు**
**- రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు**
**- మూలధన వ్యయం 29,669 కోట్ల రూపాయలు**
**- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధికి రూ.40,018 కోట్లు**
**- సాగుచేసేటోళ్లకే రైతు బంధు ఇస్తాం**
**-విద్యా, వైద్య రంగాల బలోపేతానికి కట్టుబడి ఉన్నాం : బడ్జెట్ ప్రసంగంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

'2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.. రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధన వ్యయం 29,669 కోట్ల రూపాయలుగా ప్రతిపాదించారు. శాసన మండలిలో అసెంబ్లీ వ్యవహారాలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్ ప్రతిపాదించి ప్రసంగించారు. శాసనసభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాతనే రాష్ట్రంలో కూడా పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టాలని నిర్ణయించామన్నారు. కొంచెం అయిష్టంగానే దీన్ని ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యమే తమ బడ్జెట్ లక్ష్యమని నొక్కిచెప్పారు. ఆరు గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి కల్పన, సమగ్రాభివృద్ధి సాధిస్తామన్నారు. గత పాలకులు ఓ ప్రణాళిక, హేతుబద్ధత లేకుండా ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించారనీ, వారు చేసిన అప్పులు ఇప్పుడు పెద్ద సవాలుగా మారాయని చెప్పారు. అయినా, తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా, సహేతుంగా సవాళ్లను అధిగమిస్తుందని హామీనిచ్చారు.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్వేచ్ఛా తెలంగాణలో తొలి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు ఆనందంగా ఉందనీ, అందరికీ సమాన అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన అందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసానిచ్చారు. ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావడమే తమ కృతనిశ్చయమన్నారు.

### వాస్తవాలకు దూరంగా గత ప్రభుత్వ బడ్జెట్

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉందనీ, రాబడిని అధికంగా చూపెట్టి ఎన్నో పథకాలకు నిధులు కేటాయిస్తున్నామని భ్రమలు కల్పించిందని విక్రమార్క విమర్శించారు. దళితబంధు పథకానికి రూ.17,700 కోట్లు చూపెట్టి పైసా కూడా ఖర్చుపెట్టలేదనీ, 2021-22 సంవత్సరానికి కాగ్ లెక్కల ప్రకారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి డిమాండ్‌లోని రూ.4,874 కోట్లను ఖర్చుచేయలేదని వివరించారు. రైతులకు వడ్డీలేని రుణాల కోసం 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు రూ.1067 కోట్లను బడ్జెట్‌లో చూపెట్టి కేవలం రూ.297 కోట్లను మాత్రమే ఖర్చుపెట్టిన తీరును ఎత్తిచూపారు. వెనుకబడిన తరగలకు రూ.1,437 కోట్లు, గిరిజనుల అభివృద్ధిలో రూ.2,918 కోట్లను ఖర్చే చేయలేదని తెలిపారు. 2014-15 నుంచి 2023-24 వరకు మహిళలకు బడ్జెట్‌లో రూ.7848 కోట్లు చూపెట్టి కేవలం 2,685 కోట్లనే ఖర్చుచేశారని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళల కోసం గొప్పలు చెప్పుకోవడానికే పథకాలను చూపెట్టారనీ, వాటికి నిధులు విడుదల చేయలేదని విమర్శించారు.

### ఆర్థిక వృద్ధి ఇలా..

2023-24 ఆర్థిక సంవత్సరంలో జీఎస్‌డీపీ ప్రస్తుత ధరల్లో 2022-23తో పోలిస్తే రూ.13,02,371 కోట్ల నుంచి రూ.14,49,708 కోట్లకు పెరిగిందనీ, అదే కాలంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధి రేటు 14.7 శాతం నుంచి 11.3 శాతానికి క్షీణిస్తే దేశీయస్థాయిలో అది 16.1 శాతం నుంచి 8.9 శాతానికి పడిపోయిందని భట్టి తెలిపారు. దేశ జీడీపీ వృద్ధి రేటుతో పోలిస్తే రాష్ట్ర వృద్ధి రేటు 2.4 శాతం ఎక్కువని చెప్పారు. తెలంగాణ ఆర్థిక వృద్ధి రేటు తీవ్ర క్షీణతను చవిచూసిందని గణాంకాలను చూస్తే అర్థమవుతున్నదన్నారు. తెలంగాణలో అధిక ద్రవ్యోల్బణం రేటు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఐదో స్థానంలో ఉందని తెలిపారు. రంగాల వారీగా చూస్తే వాతావరణ పరిస్థితులు, నైరుతి రుతుపవనాల ఆలస్యం వల్ల వ్యవసాయ వృద్ధిరేటులో క్షీణత కనిపిస్తున్నదని చెప్పారు. విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా, వాణిజ్యం, సేవారంగాల్లో కూడా తగ్గుదల కనిపించిందని వివరించారు. ఒక్క తయారీ రంగంలో మాత్రం వృద్ధి రేటు పెరిగిందని చెప్పారు. 2023-24లో తలసరి ఆదాయం రూ.3,43,297 ఉండొచ్చని తమ అంచనా అన్నారు.

### సుపరిపాలన..అభయహస్తం

మ్యానిఫెస్టోలో ప్రకటించినట్టుగానే తమ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నదని భట్టి తెలిపారు. ప్రజావాణిని సక్రమంగా నిర్వహించేందుకు సీనియర్ ఐఏఎస్‌ను ప్రత్యేక అధికారిగా నియమించామనీ, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, పిల్లల కోసం ప్రజావాణిలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆరు గ్యారంటీల కోసం 1.29 కోట్ల దరఖాస్తులు అందాయనీ, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా వాటిని క్రోడీకరిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకానికి సంబంధించి ఆర్టీసీకి నెలకు రూ.300 కోట్ల చొప్పున నిధులను మంజూరు చేశామన్నారు. ఆస్పత్రుల్లో పేదలకు ఆరోగ్యశ్రీ సేవలు ఆగిపోవద్దనే ఉద్దేశంతో పెండింగ్ బకాయిలన్నీ విడుదల చేశామని చెప్పారు. త్వరలో తగిన విధివిధానాలు రూపొందించి గృహజ్యోతి కింద రూ.500 వంటగ్యాస్ సిలిండర్‌ను సరఫరా చేస్తామనీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తామని హామీనిచ్చారు. మహాలక్ష్మి, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం హామీల అమలుకు కట్టుబడి ఉన్నామని నొక్కిచెప్పారు. ఆరు గ్యారెంటీలకు బడ్జెట్‌లో రూ.53,196 కోట్లు కేటాయింపులు చేస్తున్నామని ప్రకటించారు.



### పారిశ్రామికాభివృద్ధితో ఉపాధి అవకాశాలు మెరుగు

రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందితేనే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయనీ, ఈ నేపథ్యంలోనే పరిశ్రమల శాఖకు 2,543 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నామని భట్టి చెప్పారు. దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం వార్షిక సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొనటం వల్ల రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయని తెలిపారు. చిన్న, సూక్ష్మ సంస్థలను స్థాపించడానికి వీలుగా క్లస్టర్లను అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర నిధులతో పాటు ఎమ్ఎస్ఈసీడీపీ పథకం ద్వారా నిధులను సమీకరిస్తామనీ, పీఎం మిత్ర నిధులను ఉపయోగించుకుని కాకతీయ టెక్స్‌టైల్ విస్తరిస్తామని తెలిపారు. ప్రాంతీయ, ఆర్థిక అసమానతలు తలెత్తకుండా రాష్ట్ర నలుమూలలా ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఐటీ పరిశ్రమను ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామనీ, ఐటీ పరిశ్రమలను ఆకర్షించేందుకు ఓ విధానాన్ని తీసుకొచ్చేందుకు అమెరికాలోని ఐటీ సర్వ్ సంస్థతో చర్చలు జరుపుతున్నామని తెలిపారు. ఐటీ శాఖకు ఈ బడ్జెట్‌లో 774 కోట్లు ప్రతిపాదిస్తున్నామన్నారు.

### గ్రామమే యూనిట్‌గా అభివృద్ధి

గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని అభివృద్ధి ప్రణాళికతో ముందుకెళ్తామని భట్టి విక్రమార్క చెప్పారు. స్థానిక నీటి వనరులను నిర్లక్ష్యం చేసి ఎక్కడ నుంచో నీరు తేవడం అనేది వృథా ప్రయాస అనీ, దీని ద్వారా కాంట్రాక్టర్లు లాభపడ్డారే తప్ప ప్రజలకు నేటికీ సురక్షిత నీరు అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మిషన్‌భగీరథలో దిద్దుబాటు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ఆర్థిక సంఘం తన నివేదికలో రాష్ట్ర నికర సొంత పన్నుల ఆదాయంలో 11 శాతం నిధులను గ్రామీణ, పట్టణ సంస్థలకే కేటాయించాలని చేసిన సిఫారసును గత ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందన్నారు. 11శాతంలో 61 శాతం గ్రామీణ స్వయం ప్రతిపత్తి సంస్థలకు కేటాయించాలనే సిఫారసును పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం ఆ సిఫారసులను అమలు చేస్తుందనీ, దాని ప్రకారమే నిధులు కేటాయిస్తామని హామీనిచ్చారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.40,080 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నామన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. దాని కోసం వెయ్యి కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నామన్నారు. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా భావించి పట్టణ జోన్, పెరిఅర్బన్ జోన్, గ్రామీణ జోన్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. పురపాలక శాఖకు రూ.11,692 కోట్లు ప్రతిపాదిస్తున్నామని చెప్పారు.

### రుణమాఫీ అమలు చేస్తాం..కౌలు రైతులకూ సాయం అందిస్తాం

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ పథకాన్ని అమలు చేసితీరుతామని భట్టి నొక్కి చెప్పారు. రైతుబంధు పథకాన్ని పున:సమీక్షించి అర్హులైన సాగుచేసే రైతులకు రూ.15వేల ఆర్థిక సహాయం అందజేస్తామన్నారు. కౌలు రైతులకూ రైతు భరోసా సాయం అందిస్తామన్నారు. ఫసల్‌బీమా యోజన పథకాన్ని ఆధారంగా చేసుకుని పంటల బీమా పథకాన్ని పటిష్టం చేస్తామని చెప్పారు. రైతుబీమా పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేస్తామన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాలను అరికట్టేందుకు త్వరలోనే నూతన విత్తన విధానం తీసుకొస్తామని ప్రకటించారు. ప్రస్తుత బడ్జెట్‌లో వ్యవసాయ శాఖకు 19,746 కోట్లు ప్రతిపాదిస్తున్నామన్నారు. ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని చెప్పారు.

### ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళా సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ఎస్సీ సంక్షేమం కోసం రూ.21,874 కోట్లు..ఎస్టీ సంక్షేమం కోసం 13,313కోట్లు, మైనార్టీ సంక్షేమం కోసం రూ.2,262 కోట్లు, బీసీ సంక్షేమం కోసం రూ.8 వేల కోట్లు ప్రతిపాదించామని మంత్రి భట్టి తెలిపారు. ఎస్సీ గురుకులాల భవన నిర్మాణాలకు రూ.1000 కోట్లు, ఎస్టీ గురుకులాల భవన నిర్మాణానికి రూ.250 కోట్లు ప్రతిపాదించామన్నారు. గురుకుల పాఠశాలల సొసైటీ ద్వారా నూతనంగా రెండు ఎంబీఏ కళాశాలల ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించామన్నారు. గురుకులాల్లో బోధనా సిబ్బంది నియామకాలు త్వరలో పూర్తి చేయబోతున్నామన్నారు. బీసీ గురుకులా సొంత భవనాల కోసం 1546 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. సాంప్రదాయ వృత్తుల్లో కొనసాగుతున్నవారికి సాంకేతిక శిక్షణ ఇప్పిస్తామనీ, వారి ఉత్పత్తులు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీనిచ్చారు.

### విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట

తెలంగాణను ఎడ్యుకేషనల్ హబ్‌గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు స్కాలర్‌షిపులను సకాలంలో అందిస్తామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మండలానికో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామనీ, దీనికి బడ్జెట్‌లో రూ.500 కోట్లు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు. ఉన్నతవిద్యామండలిని ప్రక్షాళన చేసి ప్రమాణాలను మెరుగుపరుస్తామనీ, దీని కోసం రూ.500 కోట్లు ప్రతిపాదిస్తున్నామని చెప్పారు. 65 ఐటీఐలకు ప్రయివేటు సంస్థల భాగస్వామ్యంతో బృహత్తరమైన ప్రణాళికను అమలు చేస్తామన్నారు. వేరే




రాష్ట్రాల్లో దీనిపై అధ్యయనం చేసి ఐటీఐలలో కొత్త కోర్సులను తీసుకొచ్చి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై ముందడుగు వేశామన్నారు. మొత్తంగా ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి రూ.21,389 కోట్లు ప్రతిపాదించామని తెలిపారు. వైద్యరంగానికి ఈ బడ్జెట్‌లో రూ.11,500 కోట్లను ప్రతిపాదించామన్నారు. నిమ్స్‌ను విస్తరిస్తామనీ, ఉస్మానియా ఆస్పత్రికి కొత్త భవనం కడుతామనీ, అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ, ఇతర ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలను పూర్తిచేస్తామని హామీనిచ్చారు.

టీఎస్‌పీఎస్సీకి రూ.40 కోట్లను ఇప్పటికే మంజూరు చేశామనీ, నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా అది పనిచేస్తుందని మంత్రి విక్రమార్క తెలిపారు. తర్వలో 15 వేల కానిస్టేబుళ్ల రిక్రూట్‌మెంట్ పూర్తిచేస్తామనీ, గ్రూపు-1కి మరో 64 పోస్టులను అదనంగా చేర్చి ఉత్తర్వులు జారీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో సంఘటిత, అసంఘటిత కార్మికులకు అందించే సాయాన్ని మరింత పకడ్బందీగా అమలు చేస్తామని చెప్పారు. గిగ్ కార్మికులకు సామాజిక భద్రత పథకం కింద రూ.5 లక్షల ప్రమాద బీమాను వర్తింపజేస్తామన్నారు. స్కూలు విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫారాలను చేనేత కార్మికుల నుంచి కొనుగోలు చేయాలని నిర్ణయించామన్నారు. గృహజ్యోతి పథకానికి బడ్జెట్‌లో రూ.2,418 కోట్లను, ట్రాన్స్‌కో, డిస్కమ్‌లకు ఈ బడ్జెట్‌లో రూ.16,825 కోట్లు ప్రతిపాదిస్తున్నామని చెప్పారు.

### ఇందిరమ్మ ఇండ్ల కోసం రూ.7,740 కోట్లు

ఈ ఏడాది ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలనీ లక్ష్యంగా పెట్టుకున్నామనీ, ఈ పథకానికి బడ్జెట్‌లో రూ.7,740 కోట్లను ప్రతిపాదిస్తున్నామని మంత్రి విక్రమార్క తెలిపారు. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ లైన్ కనెక్టివిటీని అభివృద్ధి పరిచేందుకు తమ ప్రభుత్వం పట్టుదలతో ఉందన్నారు. గిరిజన ప్రాంతాల్లో రోడ్ల కనెక్టివిటీనికి ప్రాధ్యాతన ఇస్తామని చెప్పారు.

### నీటిపారుదల శాఖకు రూ.28,024 కోట్లు

ప్రస్తుత బడ్జెట్‌లో నీటిపారుదల శాఖకు రూ.28,024 కోట్లు ప్రతిపాదించామని మంత్రి తెలిపారు. కాంట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులు నిర్మించే విధానం తెలంగాణకు శాపంగా మారిందని చెప్పారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా కోసం ఎంత వరకైనా పోయి కొట్లాడుతామని నొక్కి చెప్పారు. డాక్టర బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్లను పూర్తిచేసి ఎగువప్రాంతాలైన ఆదిలాబాద్, ఇతర జిల్లాలకు నీళ్లు అందిస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లబ్ది చేకూరే ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తామని వివరించారు. దేవాదాయ భూములను పరిరక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖతో కలిసి టెంపుల్ టూరిజం విధానాన్ని తీసుకొస్తామన్నారు. గద్దర్ పేరుతో చిత్ర, టీవీ కళాకారులకు అవార్డును అందించబోతున్నామన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిరోధం కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

### కేటాయింపులు ఇలా%ా

- ఓటాన్ అకౌంట్ బడ్జెట్ %--% రూ.2,75,891 కోట్లు
- రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు
 మూలధన వ్యయం రూ.29,669 కోట్లు
- ద్రవ్య లోటు రూ.32,557 కోట్లు
- రెవెన్యూ మిగులు రూ. 5,944 కోట్లు

శాఖల వారీగా..

- ఆరు గ్యారెంటీలు రూ.53,196 కోట్లు (అంచనా)
-ఎస్సీ సంక్షేమం రూ.21,874 కోట్లు
-బీసీ సంక్షేమం రూ.8,000 కోట్లు
- ఎస్టీ సంక్షేమం రూ.13,313 కోట్లు
- మైనార్టీ సంక్షేమం రూ.2,262 కోట్లు
- మైనార్టీ సంక్షేమం రూ.2,262 కోట్లు
- గృహ నిర్మాణ రంగం రూ.7,740 కోట్లు
- మూసీ సుందరీకరణ రూ. 1,000 కోట్లు
- వైద్య రంగం రూ.500 కోట్లు
- విద్యా రంగం రూ. 21,389 కోట్లు
- తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటు రూ.500 కోట్లు.
- యూనివర్సిటీల్లో సదుపాయాలు రూ.500 కోట్లు.
- పంచాయితీరాజ్ రూ.40,080 కోట్లు
- వ్యవసాయం రూ.19,746 కోట్లు
- నీటి పారుదల రంగం రూ.28.024 కోట్లు
- మున్సిపల్ శాఖ రూ.1,692 కోట్లు
-విద్యుత్ (గృహజ్యోతి పథకం) రూ.2,418 కోట్లు
-ఐటీ శాఖ రూ. 774 కోట్లు
- పరిశ్రమల శాఖ రూ.2,543 కోట్లు
- విద్యుత్ సంస్థలకు రూ.16,825 కోట్లు
- తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ రూ. 40 కోట్లు

# రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిది

-వాస్తవాల ప్రాతిపదికన బడ్జెట్ రూపొందించాం
-'మహాలక్ష్మి' పథకంతో ఆర్టీసీ బలోపేతం
-కాగితాలపై కాక..వాస్తవిక బడ్జెట్ పెట్టాం : ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరువలేనిదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సకల జనుల సమ్మెతో రాష్ట్ర వ్యాప్తంగా రవాణాను స్తంభింపజేసి రాష్ట్ర సాధన పోరాటానికి సహకరించారని గుర్తు చేశారు. శనివారం హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో 83 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయని భావించినా.. అలా జరగలేదన్నారు. 90 రోజులు సమ్మె చేసినా గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేదన్నారు. ఆ సమ్మెలో 36 మంది కార్మికులు మరణించినా ఆనాటి ప్రభుత్వం మృతుల కుటుంబాల గురించి ఆలోచించలేదని చెప్పారు. ఆరు గ్యారంటీల్లో మొట్టమొదటి హామీని అమలు చేసిన ఘనత ఆర్టీసీ కార్మికులదే అన్నారు.

గత ప్రభుత్వంలా కాగితాల్లో చూపించినట్టు కాకుండా తమ కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాల ప్రాతిపదికన రూ. 2,75,891 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిందని చెప్పారు. దీన్ని రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వా నికి ఆదాయం తగ్గినా ఆర్టీసీకి రూ.281 కోట్లు విడుదల చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఆర్టీసీ బలోపేతానికి ఉపయోగపడింద న్నారు. దేశం లోనే తెలంగాణ మోడల్ పాలనపై చర్చ జరిగేలా పరిపా లన అందిస్తామని హామీనిచ్చారు. ఆర్టీసీ ఎండీ కోరిక మేరకు మరిన్ని బస్సుల కొనుగోలుకు సహకరిస్తామని చెప్పారు.

ఆర్టీసీని అద్భుత రవాణా సంస్థగా మారుస్తాం : డిప్యూటీ సీఎం

కార్మికులు ఆర్టీసీ సంస్థ అస్థిత్వం కోసం ఎన్నో పోరాటా లు చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆర్టీస ని అద్భుత ప్రయాణ సంస్థగా మారుస్తామని చెప్పారు. 'మహాలక్ష్మి' పథకంతో ఆర్టీసీపై ఎలాంటి భారం మోపలేద న్నారు. గడిచిన 60 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 15 కోట్ల మంది ప్రయాణికులు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగిం చుకున్నారని, ఈ డబ్బును ప్రభుత్వం నేరుగా ఆర్టీసీకి చెల్లి స్తుందన్నారు.నష్టాల్లో ఉన్న ఆర్టీసీ 'మహాలక్ష్మి' పథకం ద్వారా లాభాల్లో నడుస్తోందన్నారు. సంస్థతోపాటు కార్మికులు, ఉద్యోగులను కాపాడుకుంటామని చెప్పారు. నేడు ఆర్టీసీ బల పడుతోందని, మరింత బలోపేతం కోసం పని చేద్దామని పిలుపునిచ్చారు.

మూడు సూత్రాలను పాటిస్తున్నాం : మంత్రి పొన్నం ప్రభాకర్

ఆర్టీసీని బలోపేతం చేయడానికి సీఎం సూచన మేరకు 'సంస్థ పరిరక్షణ, సౌకర్యం, కార్మికుల సంక్షేమం' అనే మూడు సూత్రాలను పాటిస్తున్నామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గతంలో విశ్రాంత ఉద్యోగితో ఆర్టీసీని నడిపించడంతో సంస్థ నిర్వీర్యమైందన్నారు. రాష్ట్రంలో బస్సులకు బాగా డిమాండ్ పెరిగిందని చెప్పారు. రానున్న రోజుల్లో నియామకాలు చేపడతామని తెలిపారు. మేడారం జాతరకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్టు వెల్లడించారు. త్వరలోనే కారుణ్య నియామక పత్రాలను అందజేస్తామని తెలిపారు.

'మహాలక్ష్మి'తో ప్రజారవాణాకు మేలుబీ ఆర్టీసీ ఎండీ సజ్జనార్

మహాలక్ష్మి పథకంతో ప్రజా రవాణాకు మేలు జరుగుతోందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అన్నారు. కొత్తగా 100 బస్సులను ప్రారంభిస్తున్నామని, ఇందులో ఎక్స్‌ప్రెస్ బస్సులన్నింటినీ 'మహాలక్ష్మి' స్కీంకి, సూపర్ లగ్జరీ బస్సులను శ్రీశైలంకి నడుపుతామని చెప్పారు. రెండు నెలల్లో ప్రభుత్వం ఆర్టీసీకి రూ.507 కోట్ల నిధులు విడుదల చేసిందని వివరించారు. కొవిడ్, డీజిల్ ధరలు, సమ్మె కారణంగా ఆర్టీసీ నష్టాలను చవి చూసిందని, ఇప్పుడిప్పుడే కొద్దిగా నష్టాలు తగ్గుతున్నాయని అన్నారు. దాదాపు రూ.115 కోట్ల నష్టాలను తగ్గించామని చెప్పారు. ప్రభుత్వం సహకరిస్తే మరో వెయ్యి బస్సులు కోనుగోలు చేయడానికి ప్రయత్నిస్తామన్నారు. ఆర్టీసీ ఆస్పత్రిని సూపర్ స్పెషాలిటీ



ఆస్పత్రిగా తీర్చిదిద్దామని తెలిపారు. అన్ని బస్టాండ్లలో ఉచిత టాయిలెట్స్ ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లను సీఎం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, సీతక్క, ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, బీర్ల ఐలయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కొండంత చెప్పి గోరంత!..

# బడ్జెట్‌పై హరీష్ రావు విమర్శల వర్షం

అంకెలు మార్చి ఆంక్షలు పెట్టేలా బడ్జెట్
రైతుబంధు, రుణమాఫీ, బోనస్ బోగస్సే..
హామీల అమలుపై చేతులెత్తేశారు: హరీశ్
మహాలక్ష్మికే 50వేల కోట్లు కావాలి: కేటీఆర్
పేర్ల మార్పు తప్ప కేటాయింపుల్లేవ్: కవిత

**హైదరాబాద్, ఫిబ్రవరి 10:**
కాంగ్రెస్ సర్కారు ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశ పరిచిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు అన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు తగ్గట్లుగా నిధుల కేటాయింపులు లేవని విమర్శించారు. శనివారం పార్టీ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, మధుతో కలిసి అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. 'కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం ప్రజలకు కొండంత ఆశలు కల్పించి, గోరంత కూడా అమలు చేయని బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అంకెలు మార్చి, ఆంక్షలు పెట్టి అన్నదాత నోరు కొట్టేలా ఉంది. రైతుబంధుకు రాంరాం.. రుణమాఫీకి మొండిచెయ్యి, పంటలకు బోనస్ అంతా బోగస్సే అన్నట్టుగా కేటాయింపులున్నాయి. రూ.19,746 కోట్ల వ్యవసాయ బడ్జెట్‌లో జీతాలకే రూ.3 వేల కోట్లు పోతాయి. మిగిలిన దానిలో పంట బీమా, రుణమాఫీ, రైతుబంధు ఎలా అమలు చేస్తారు. ఒక్క రైతు భరోసాకే రూ.22 వేల కోట్లు కావాలి. కౌలు రైతులకు రైతు భరోసా ప్రస్తావనే లేదు. పంటలకు కనీస మద్దతు ధర ఊసే లేదు.. వీటన్నింటిని అమలు చేయాలంటే రూ.82 వేల కోట్లు కావాలి. 24 గంటల కరెంట్ ఇవ్వడం అబద్ధం. సీఎం వచ్చినా, మంత్రులు వచ్చినా నిరూపించేందుకు సిద్ధం. కేసీఆర్ రైతును రాజు చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తే.. 2 నెలల్లో కాంగ్రెస్ సర్కారు రైతన్నను ఆగం చేసింది. ఆరు గ్యారెంటీల అమలుకు చట్టం చేస్తామని.. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రభుత్వం చేతులు ఎత్తేసింది' అని వ్యాఖ్యానించారు.

మాకంటే ఎక్కువ అప్పులు తెస్తున్నారు..

జనవరి, ఫిబ్రవరి పింఛన్లు ఇంకా ఇవ్వలేదని హరీశ్ అన్నారు. రూ.4000 పింఛన్ అని చెప్పి.. రూ.2000 పింఛన్ కూడా ఇవ్వట్లేదని విమర్శించారు. 'ఇళ్ల విషయంలో ఇచ్చిన హామీ అమలు కావాలంటే రూ.23 వేల కోట్లు కావాలి. కానీ బడ్జెట్‌లో పెట్టింది 7 వేల కోట్లే. నిరుద్యోగ భృతి గురించి ఎక్కడా ప్రస్తావన లేదు. ఉద్యోగులకు పీఆర్సీ, మూడు డీఏల విషయంలో నిధులు పెంచుతూ బడ్జెట్‌లో పెట్టలేదు. మహాలక్ష్మి పథకం అమలు కావాలంటే రూ.45 వేల కోట్లు కావాలి. గృహజ్యోతి విషయంలో అంతే, ఉచిత కరెంట్ చెప్పి కోతలు పెడుతున్నారు. ఆటో కార్మికుల రుణాలు మాఫీ చేయాలి, వారికి నెలవారి భృతి ఇవ్వాలి, చనిపోయిన కుటుంబాలకు 10 లక్షలు ఇవ్వాలన్న డిమాండ్‌పై ప్రభుత్వం నుంచి స్పందన లేదు. మాకంటే రూ.19 వేల కోట్లు అదనంగా అప్పు తెస్తున్నారు. మేమే అప్పులు చేశామని గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు' అని దుయ్యబట్టారు. 'ఆర్థిక మాంద్యం అన్నారు. 59 వేల కోట్లు అదనంగా రాబడి వస్తున్నదని చెప్పారు.. ఇవెలా వస్తాయి. ప్రజలపై పన్నుల వేస్తారా స్పష్టం చేయాలి. కాంగ్రెస్ ప్రభు త్వం రైతులు, నిరుద్యోగులు, మహిళలను మోసం చేస్తోంది. భేషరతుగా వారు క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్‌తో కాంగ్రెస్ ఎంటో అర్థమైందని.. ఆరు గ్యారెంటీల అమలు అటకెక్కిందని విమర్శించారు. సభను తప్పుదోవ పట్టించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి ప్రివిలేజ్ నోటీసు ఇవ్వాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా ఆయన అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు.

కాంగ్రెసది అయోమయ పాలన..: కేటీఆర్

రాష్ట్రంలో కాంగ్రెస్ అయోమయ పాలన సాగిస్తోందని.. వారు ప్రతిపాదించిన రూ.57 వేల కోట్ల బడ్జెట్ ఆరు గ్యారెంటీల్లో 13 కార్యక్రమాల అమలుకే సరిపోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మహాలక్ష్మి కింద దరఖాస్తు చేసుకున్న సోదరీమణులకే రూ.50 వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటుందని, రైతుబంధు, ఆసరా, రుణమాఫీ వంటి పథకాల అమలుకు ఎక్కడి నుంచి నిధులు తెస్తారో బడ్జెట్లో ప్రస్తావించనే లేదని చెప్పారు.



శనివారం తెలంగాణభవన్‌లో జీహెచ్ఎంసీ బీఆర్ఎస్ కార్పొరేటర్లతో ఆయన భేటీ అయ్యారు. ఇందులో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మాజీ మంత్రులు తలసాని శ్రీనివాసయాదవ్, మహమూద్ అలీ, పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్మా సిటీ, మెట్రో విస్తరణ వంటి భారీ ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్ర అభివృద్ధి కూడా దెబ్బతినే అవకాశం ఉందని చెప్పారు. అభివృద్ధి దెబ్బ తింటే, రాష్ట్రానికి రాబడి, రెవెన్యూ తగ్గే ప్రమాదముందన్నారు. రాజకీయ దురుద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగర అభివృద్ధిని అడ్డుకుంటోందని, జీహెచ్ఎంసీ పాలకవర్గం తమ బాధ్యతలను నిర్వహించడంలో ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. ప్రజాపాలన అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ సర్కారు.. జీహెచ్ఎంసీ జనరల్ బాడీ సమావేశం జరగకుండా, స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికలు చేపట్టకుండా అడ్డుపడుతోందని విమర్శించారు. కార్పొరేటర్లు, బీఆర్ఎస్ శ్రేణుల కృషి వల్లే హైదరాబాద్‌లో పార్టీ క్లీన్ స్వీప్ చేయగలిగిందన్నారు.

పేర్ల మార్పు తప్ప మరేమీలేదు: కవిత

కాంగ్రెస్ ప్రభుత్వం పాత పథకాలకు పేర్లను మార్చుకోవడం తప్ప కొత్తగా అభివృద్ధి సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త పేర్లు పెడతామనడం తప్ప ప్రగతి గేర్లను మార్చడం లేదని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పేరిట ఆడబిడ్డల పెళ్లిలకు గత ప్రభుత్వం రూ.లక్ష చొప్పున అందించగా.. దానికి అదనంగా తులం బంగారం ఇస్తామన్నారు. కానీ బడ్జెట్‌లో అందుకు అనుగుణంగా నిధులు కేటాయించలేదు. ఆశా వర్కర్ల జీతాలను రూ.18 వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్నారు. దాన్ని పస్తావించనే లేదు. ప్రభుత్వం తన చిత్తశుద్ధిని బడ్జెట్ ద్వారా నిరూపించుకోలేకపోయింది' అని దుయ్యబట్టారు. మధ్యంతర బడ్జెట్ ప్రజలను నిరాశపరిచిందని సత్యవతి అన్నారు. మైనారిటీ సంక్షేమానికి సంబంధించి చేస్తామన్నవి కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిందే కానీ.. బడ్జెట్‌లో విస్మరించిందని మండిపడ్డారు.

## ఇచ్చిన హామీలకు బడ్జెట్లో పెద్దపీట..

# ఇందిరమ్మ ఇళ్ల నుంచి ఉచిత విద్యుత్ వరకు నిధుల వివరాలివే!

**రుణ మాఫీ మినహా హామీ ఇచ్చిన గ్యారంటీల అమలుకు నిధుల కేటాయింపు! ఇందిరమ్మ ఇంటి పథకాన్ని నియోజక వర్గానికి 3500 మందికి ఇస్తామని వెల్లడి! పశ్చిమ బెంగాల్ తరహాలో పంటల బీమా అమలుకు నిర్ణయం! మండలానికి ఒక 'తెలంగాణ పబ్లిక్**

**ఇచ్చిన హామీలకు బడ్జెట్లో పెద్దపీట.. ఇందిరమ్మ ఇళ్ల నుంచి ఉచిత విద్యుత్ వరకు నిధుల వివరాలివే!**

**ఇచ్చిన హామీలకు బడ్జెట్లో పెద్దపీట రూ.53 వేల కోట్ల కేటాయింపు**

**సెగ్మెంట్‌కు 3,500 ఇందిరమ్మ ఇళ్లు.. రూ.7,740 కోట్లు**

**ఉచిత విద్యుత్తుకు 2418 కోట్లుబీ ఆర్టీసీకి నెలకు 300 కోట్లు**

**పశ్చిమ బెంగాల్ తరహాలో పంటల బీమా పథకం అమలు**

**కొత్తగా రెండు పథకాలు.. మండలానికో పబ్లిక్ స్కూల్**

**మూసీ ప్రక్షాళనకు వెయ్యి కోట్లు.. 3 జోన్లుగా ప్రణాళికలు**

**గురుకుల స్కూళ్ల శాశ్వత భవనాలకు రూ.1250 కోట్లు**

**నాలుగు నెలల ఓటాన్ అకౌంట్ వ్యయం 78,911 కోట్లు**

**ఇందులో మూలధన వ్యయం రూ.29,669 కోట్లు**

**ప్రస్తుత బడ్జెట్ రూ.2.90 లక్షల కోట్లతో పోలిస్తే**

**తాజా బడ్జెట్‌లో రూ.14,505 కోట్ల తగ్గింపు**

**కేంద్ర గ్రాంట్లు రూ.41 వేల కోట్ల నుంచి 21 వేల కోట్లకు**

**అప్పుల రూపంలో రూ.59 వేల కోట్లు తీసుకునే అంచనా**

హైదరాబాద్, ఫిబ్రవరి 10 :

రుణ మాఫీ మినహా హామీ ఇచ్చిన గ్యారంటీల అమలుకు నిధుల కేటాయింపు! ఇందిరమ్మ ఇంటి పథకాన్ని నియోజక వర్గానికి 3500 మందికి ఇస్తామని వెల్లడి! పశ్చిమ బెంగాల్ తరహాలో పంటల బీమా అమలుకు నిర్ణయం! మండలానికి ఒక 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' ఏర్పాటుకు సంకల్పం! గురుకుల పాఠశాలలకు శాశ్వత భవన నిర్మాణానికి నిధులు! గతానికి భిన్నంగా నిధులు ఖర్చు చేసుకోవడానికి సర్పంచులకు స్వేచ్ఛ! మూడు జోన్లుగా రాష్ట్ర విభజన! రైతు భరోసాలో సంస్కరణలు! వెరసి, కేవలం నాలుగు నెలలకే ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ అయినా సంక్షేమ బాటలో పయనించిన కాంగ్రెస్ సర్కార్ తొలి బడ్జెట్! ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క బడ్జెట్‌లో కనిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్కు! గత ప్రభుత్వ తప్పులను, లోపాలను ఎత్తిచూపుతూ బడ్జెట్ పరిమాణంలోనూ గణనీయమైన మార్పు! వెరసి, ఓటాన్ అకౌంట్ రూపంలో కాంగ్రెస్ సర్కార్ తన తొలి బడ్జెట్‌ను శనివారం ప్రవేశపెట్టింది. శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, శాసన మండలిలో ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. సాధారణ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. దాంతో, కేటాయింపుల్లో అస్పష్టత కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కే పరిమితమైంది.

### గ్యారెంటీల అమలు దిశగా..

ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రకారం ఆరు గ్యారెంటీల అమలుకు బడ్జెట్‌లో సర్కారు పెద్దపీట వేసింది. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత, యువ వికాసం, గృహజ్యోతి పథకాల అమలుకు రూ.53,196 కోట్లను కేటాయించింది. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, పథకాల విధివిధానాలు రూపొందించిన తర్వాత పూర్తిస్థాయి నిధులను కేటాయిస్తామని తెలిపింది. ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ఒక్కో నియోజకవర్గంలో 3,500 మందికి మంజూరు చేస్తామని ప్రకటించడమే కాకుండా ఇందుకు రూ.7,740 కోట్లను కేటాయించింది. అర్హులకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్తు అందించే గృహజ్యోతి పథకానికి రూ.2,418 కోట్లు ప్రతిపాదించింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి నెలకు రూ.300 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. బెంగాల్ తరహాలో పంటల బీమా పథకాన్ని అమలు చేస్తామని వెల్లడించింది. రైతు భరోసా కింద ఎకరానికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇస్తూనే.. ఆ మేరకు నిధులనూ కేటాయించింది! కాకపోతే.. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కావడంతో ఆయా పథకాలకు నిర్దిష్టంగా కేటాయింపులు కాకుండా ఆయా శాఖల పేరిటే కేటాయింపులు జరిపింది! ఓటాన్ అకౌంట్ అయినా రెండు కొత్త పథకాలకూ శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా మండలానికో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. గురుకుల సొసైటీ ద్వారా రెండు ఎంబీఏ కాలేజీలను ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. అంతేనా, గురుకుల పాఠశాలల శాశ్వత భవన నిర్మాణాలకు రూ.1,250 కోట్ల నిధులను కేటాయించింది. లండన్‌లోని థేమ్స్ తరహాలో మూసీ నదిని ప్రక్షాళన చేయాలని కంకణం కట్టుకున్న సర్కారు.. ఇందుకు బడ్జెట్లో వెయ్యి కోట్లను కేటాయించింది. పరీవాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్‌గా మార్చే కార్యాచరణ మొదలు పెట్టామని, మూసీ రివర్ ఫ్రంట్ డెవల్‌పమెంట్ ప్రాజెక్టు కింద పాదచారుల జోన్లు, చిల్డ్రన్స్ థీమ్ పార్కులు, పీపుల్స్ ప్లాజాలు, హెరిటేజ్ జోన్లు, హాకర్ జోన్లు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లను అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. హైదరాబాద్ కేంద్రంగా రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజించింది! ఓఆర్ఆర్ లోపల పట్టణ ప్రాంతంబీ ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య పెరీ అర్బన్‌బీ ఆర్ఆర్ఆర్ అవతల గ్రామీణ జోన్‌గా అభివృద్ధి ప్రణాళికలకు సంకల్పం చెప్పుకొంది!



గత బడ్జెట్‌తో పోలిస్తే.. బీసీ సంక్షేమానికి నిధులు పెంచింది!

### ఓటాన్ అకౌంట్‌లోనే సంస్కరణల పథం

సాధారణంగా గత బడ్జెట్‌తో పోలిస్తే పరిమాణాన్ని పెంచడానికే ప్రభుత్వాలు పెద్దపీట వేస్తాయి. కానీ, రేవంత్ సర్కారు ఓటాన్ అకౌంట్లోనే సాహసోపేత చర్యకు దిగింది. బడ్జెట్ పరిమాణాన్ని గణనీయంగా కుదించింది. "గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి బడ్జెట్ వాస్తవాలకు దూరంగా ఉంది. ప్రజలను మేం అలాంటి భ్రమల్లోకి నెట్టదల్చుకోలేదు. వాస్తవాలకు దగ్గరగా, రాబడులను పక్కాగా అంచనా వేసి బడ్జెట్‌ను రూపొందించాం" అని బడ్జెట్ ప్రారంభంలోనే ప్రకటించింది. అన్నట్లుగానే 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,01,178 కోట్లు, మూలధన వ్యయం రూ.29,669 కోట్లను ప్రతిపాదించింది. అలాగే, ఓటాన్ అకౌంట్ కనక తొలి నాలుగు నెలల కాలానికి రూ.78,911.23.79 కోట్లను ప్రతిపాదించింది. నిజానికి, గత (2023-24) ఆర్థిక సంవత్సరానికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.2,90,396 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టింది. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రూ.2,24,624.87 కోట్లకు సవరించింది. అంటే, ఏకంగా రూ.65,772 కోట్లను తగ్గించింది. గత బడ్జెట్‌తో పోలిస్తే.. ఓటాన్ అకౌంట్ పరిమాణాన్ని రూ.14,505 కోట్లు తగ్గించింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత బడ్జెట్ పరిమాణాన్ని తగ్గించడం ఇది రెండోసారి. 2019లో కూడా ఓటాన్ అకౌంట్‌ను ముందుగా ప్రవేశపెట్టి, తర్వాత పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పట్లో ఓటాన్ అకౌంట్‌కు రూ.1,82,016 కోట్లు ప్రతిపాదించి.. పూర్తిస్థాయి బడ్జెట్లో ఏకంగా రూ.35 వేల కోట్లు కోత కోశారు. 2019-20 బడ్జెట్‌ను రూ.1,46,492 కోట్లకే ప్రతిపాదించారు. సాధారణంగా కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను ఎక్కువగా అంచనా వేస్తూ ఉంటారు. బడ్జెట్ లెక్కలు తప్పడానికి ఇది కూడా ఒక కారణం. కానీ, ఈసారి రేవంత్ సర్కారు కేంద్ర గ్రాంట్లనూ వాస్తవ ఆదాయాల ఆధారంగానే పెట్టింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ పద్దు కింద రూ.41,259 కోట్లు వస్తాయని అంచనా వేసింది. కానీ.. డిసెంబరునాటికి రూ.4,978 కోట్లు (12.07్న) మాత్రమే వచ్చాయి. 2022-23లో రూ.41,001 కోట్లను అంచనా వేయగా.. కేవలం రూ.13,179 కోట్లు (32.14్న) మాత్రమే సమకూరాయి. ఇలా గ్రాంట్లను అధికంగా చూపి, అప్పట్లో భారీ బడ్జెట్లను రూపొందించిందన్న విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలోనే, రేవంత్ సర్కారు జాగ్రత్తలు తీసుకుంది. కేంద్ర గ్రాంట్లు, కాంట్రిబ్యూషన్ల కింద రూ.21,075 కోట్లు వస్తాయని అంచనా వేసింది. అలాగే, కొత్త ఆర్థిక సంవత్సరంలో రూ.59,625 కోట్ల అప్పును తీసుకుంటామని బడ్జెట్లోనే ప్రకటించింది.

### గత ప్రభుత్వ తీరుపై విమర్శలు

తాము వాస్తవిక బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నామని చెప్పిన భట్టి విక్రమార్క.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్భాటాలు, అంకెల గారడీకి పాల్పడిందని బడ్జెట్‌లోనే విమర్శించారు. బడ్జెట్లో కేటాయింపులు జరిపారని, వాస్తవంగా ఖర్చు మాత్రం చేయలేదని గణాంకాలతో వివరించారు. "దళిత బంధు పథకం కింద రూ.17,700 కోట్ల నిధులను ప్రతిపాదించిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క పైసా కూడా విడుదల చేయలేదు. 2021-22 బడ్జెట్‌లో ఎస్సీల అభివృద్ధికి రూ.4,874 కోట్లు, గిరిజనుల అభివృద్ధికి రూ.2,918 కోట్లు, బీసీల సంక్షేమానికి రూ.1,437 కోట్లను కేటాయించింది. అంత మొత్తం ఖర్చు చేయలేదు. రైతులకు వడ్డీ లేని రుణాల కోసం 2014-15 నుంచి 2023-24 వరకు రూ.1,067 కోట్లు ప్రతిపాదించి, కేవలం రూ.297 కోట్లను మాత్రమే ఖర్చు చేసింది. మహిళల కోసం 2014-15 నుంచి 2023-24 వరకు రూ.7,848 కోట్లను ప్రతిపాదించి, కేవలం రూ.2,685 కోట్లను మాత్రమే వ్యయం చేయగలిగింది. ఇలా సమాజంలో 90 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళల కోసం గొప్పలు చెప్పుకోవడానికి బడ్జెట్‌లలో పథకాలు, నిధులు ప్రకటించిందే తప్ప.. వాటిని విడుదల చేయలేదు" అని ఆరోపించారు. అలాగే, తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) రూ.13,02,371 కోట్ల నుంచి రూ.14,49,708 కోట్లకు పెరిగిందని చెబుతూనే.. 2022-24 మధ్య కాలంలో ఆర్థిక వృద్ధి రేటు క్షీణించిందని గత ప్రభుత్వాన్ని తప్పుబట్టింది. ద్రవ్యోల్బణం అధికంగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఐదో స్థానంలో ఉందనిబీ 2023 డిసెంబరులో తెలంగాణలో 6.65 శాతంగా ఉన్న వినియోగదారుల ధరల సూచీ 5.69 శాతంగా ఉన్న దేశ సగటుతో పోలిస్తే చాలా ఎక్కువని వెల్లడించింది. వ్యవసాయ రంగంలో పంటల ద్వారా వచ్చే స్థూల విలువ మైనస్ 6.8 శాతం వృద్ధి రేటుగా నమోదైందని, పలు ఇతర రంగాలు కూడా వృద్ధి రేటులో తరుగుదలను నమోదు చేశాయని వెల్లడించారు. తలసరి ఆదాయం 2023-24లో రూ.3,43,297కు పెరిగినా.. వృద్ధి రేటు మాత్రం క్షీణించిందని తెలిపారు. వెరసి, "సరైన ప్రణాళికలతో అడ్డంకులను అధిగమిస్తాం. అందులో ఎలాంటి సందేహం లేదు. ఇది 'మా ప్రభుత్వం' అని ప్రజలు భావించేలా బాధ్యతతో వ్యవహరిస్తాం. మా ఈ నిర్ణయానికి గతంలో జరిగిన తప్పులు.. చేసిన అప్పులు.. ఏవీ అడ్డం కావు, కాలేవు" అని స్పష్టం చేశారు.

గృహజ్యోతికి రూ.2,418 కోట్లు

తొలి విడతలో 34.59 లక్షల మందికి రాయితీ

బడ్జెట్‌లో విద్యుత్ సబ్సిడీ రూ.16,825 కోట్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 10:

ఎన్నికల హామీల్లో కీలకమైన గృహజ్యోతి తొలి విడత అమలుకు ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.2,418 కోట్లు కేటాయించింది. ఈ పథకం కింద ప్రస్తుతం 34.59 లక్షల మందికి 200 యూనిట్ల దాకా ఉచిత విద్యుత్తును అమలు చేయనున్నారు. ఫిబ్రవరి నుంచే గృహజ్యోతి అమల్లోకి వచ్చింది. పథకానికి అర్హులైనవారు మార్చిలో బిల్లులు కట్టాల్సిన అవసరం లేదు. కాగా, డిస్కమ్‌లకు ఏటా ఇచ్చే సబ్సిడీని ప్రభుత్వం పెంచింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.16,825 కోట్లను రాయితీగా ఇస్తామని బడ్జెట్‌లో పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో ఇది రూ.11,500 కోట్లుగా ఉంది. మరోవైపు రూ.16 వేల కోట్లతో 27.48 లక్షల మంది రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు అందించనున్నారు.

### గురుకులాలకు మహర్దశ

సొంత భవనాల కోసం రూ.2,796 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 :**

రాష్ట్రంలోని గురుకులాలకు మహర్దశ రాబోతోంది. ప్రస్తుతం అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకుల విద్యాసంస్థలకు సొంత భవనాలను నిర్మించేందుకు సర్కారు తాజా ఓట్-ఆన్-బడ్జెట్‌లో నిధులను కేటాయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిట, సాధారణ గురుకులాలు 1,022 ఉన్నాయి. వీటిలో 394 మాత్రమే సొంత భవనాల్లో.. 628 గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. సొంత భవనాల నిర్మాణానికి రూ.2,796 కోట్లను సర్కారు కేటాయించగా.. ఇందులో బీసీ గురుకులాలకు రూ.1,546 కోట్లు, ఎస్సీ గురుకులాలకు రూ.వెయ్యి కోట్లు, గిరిజన గురుకులాలకు రూ.250 కోట్లు దక్కనున్నాయి. దీంతోపాటు.. గురుకుల విద్యాసంస్థల పరిధిలో కొత్తగా రెండు మేనేజ్‌మెంట్(ఎంబీఏ) కాలేజీలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ఇందిరమ్మ ఇంటికి నిధులు

రూ.7,740 కోట్లు కేటాయించిన సర్కారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 :**

అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ.. ఇందిరమ్మ ఇల్లు పథకానికి రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం దక్కింది. ఈ హామీని నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో రూ.7,740 కోట్లను కేటాయించింది. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి... అలాగే స్థలం లేని వారికి స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది. నియోజకవర్గానికి 3,500 ఇండ్ల చొప్పున ఒక్కో ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్టు ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో ప్రకటించింది. కాగా గత ప్రభుత్వం 'గృహలక్ష్మి' పథకం కింద సొంత జాగాలో ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించినా... పూర్తిస్థాయిలో ఆ పథకం అమలుకు నోచుకోలేదు.

పంచాయతీరాజ్ శాఖకు రూ.8,654 కోట్లు అదనం

హైదరాబాద్, ఫిబ్రవరి 10(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ముఖ్యమైన మహాలక్ష్మి, చేయూత పథకాల అమలుకు బడ్జెట్‌లో రూ.8,654 కోట్లు అదనంగా ప్రతిపాదించారు. గత బడ్జెట్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు రూ.31,426 కోట్లు కేటాయించగా.. కొత్త సర్కారు రూ.40,080 కోట్లు ప్రతిపాదించింది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రధానంగా ఈ నిధులను వెచ్చించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. గత ప్రభుత్వంలో పంచాయతీలు స్వతంత్రంగా నిధులు వాడుకునే అవకాశం లేకుండా ఆంక్షలు విధించడంతో అభివృద్ధి పనులు చేపట్టలేక సర్పంచ్‌లు అవస్థలు పడ్డారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా స్వతంత్రంగా నిధులు వాడుకునేలా వెసులుబాటు కల్పిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. ఇక, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రతిపాదించిన కారణంగా పంచాయతీరాజ్ శాఖకు కేటాయించిన రూ.40,080 కోట్ల నిధుల్లో ఏ విభాగానికి ఎంత అనేది వర్గీకరించలేదు.


















# సమ్మెకు మద్దతుగా ఫిబ్రవరి 16న కొత్తగూడెం పట్టణ బంద్ ను జయప్రదం చేయండి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి - ఏజే రమేష్. పిలుపు .

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 10 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)

పట్టణంలో వస్త్ర ,వ్యాపార రంగాలు ,వివిధ రకాల కార్మికులు పనిచేసే వ్యాపార సంస్థల బంద్ సందర్భంగా సహకరించి దేశవ్యాప్త సమ్మెలో భాగస్వాములు కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. కొత్తగూడెం పట్టణంలో ఉన్న వస్త్ర వ్యాపార రంగాల ప్రముఖులను కలిసి దేశ వ్యాప్త సమ్మె ఫిబ్రవరి 16న జరగబోతుందని ఆ సమ్మెలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కొత్తగూడెం పట్టణంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలు సంస్థలు పాల్గొని విజయవంతం చేయాలని, చాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు తాటిపల్లి శంకర్ బాబు, కోదుమురు శ్రీనివాస్ లకు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు అన్ని రంగాల కార్మికుల వద్దకు వెళ్లి సమ్మెలో పాల్గొనాలని కొత్తగూడెం పట్టణ బందుకు సహకరించాలని కోరారు . కార్మికుల అడ్డాల వద్ద, వివిధ రంగాల కార్మికుల వద్ద, పనిచేసే ప్రాంతాల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గ్రూప్ మీటింగ్లను ఏర్పాటు చేసి సమ్మె విశిష్టతను, కొత్తగూడెం పట్టణ బంద్ ను జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ జె రమేష్ మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ, ప్రజా సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తూ పరిపాలన చేస్తున్న బిజెపి విధానాలను ఎండ గట్టలని అన్నారు. భారత దేశంలో ఉన్న ప్రతి పౌరుడు ఫిబ్రవరి 16వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో భాగంగా కొత్తగూడెం పట్టణ బందులో పాల్గొనాలని కోరారు. ఒకవైపు నిత్యవసర సరుకులు ధరలు పెరిగి ఆకాశాన్ని అంటుతుంటే , సామాన్యులు జీవించలేని స్థితికి దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు బడా కార్పొరేట్ కంపెనీలకు పన్నులలో రాయితీలు ఇచ్చి బ్యాంకుల ద్వారా రుణాలు అత్యధికంగా చెల్లించే విధంగా చట్టాలను ఉన్నవారికి చుట్టాలుగా మారుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. దేశాన్ని రక్షించాలంటే దేశంలో ఉన్న పౌరులందరూ ఐక్యంగా



బిజెపికి వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న సమయంలో ప్రతి వరుడు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

ఫిబ్రవరి 16వ తేదీన కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, ఉద్యోగ కార్మిక సంఘాలు, అఖిలపక్ష పార్టీలు ఐక్యంగా బిజెపికి వ్యతిరేకంగా బంద్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఫిబ్రవరి 16న జరిగే బందుకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ డి వీరన్న ,జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు లిక్కి బాల్రాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత అమ్మాయికి జరిగిన దారుణానికి న్యాయం చేయాలి



(ప్రజా గొంతుక న్యూస్ డిస్టిక్ బ్యూరో ఫిబ్రవరి 10)

కామారెడ్డి జిల్లా ఆర్.ఎం.బి గెస్ట్ హౌస్ లో జరిగిన కార్యక్రమాన్ని లో దళిత అమ్మాయికి జరిగిన దారుణం న్యాయం చేయాలని కామారెడ్డి జిల్లాకు ఎస్సీ ఎస్టీ కమిషనర్ అండ్ చైర్మన్ కామారెడ్డికి రావడం జరిగింది భ కి వెంకటయ్య మరియు కామారెడ్డి జిల్లా డి.ఎస్.పి ప్రకాశ్,సీఐ రమణ,ఈ దారుణాన్ని దృష్టిలో పెట్టుకొని ఆమెకు న్యాయం చేయగలరని పరార్ లో ఉన్న ఇంకా ఇద్దరినీ బైండోవర్ చేయాలి లేనిచో అన్ని సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాం అంబేద్కర్ జిల్లా అధ్యక్షులు ఆకుల బాబు మరియు మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరు బాగయ్య మాదిగ నాయకులు బీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర శివరాజ్ రాష్ట్ర బీఎస్పీ పార్టీ ఈసీ మెంబర్ బట్టన్ కి బాలరాజు బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు హరిలాల్ నాయక్ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొత్తపల్లి మల్లయ్య,ఉపాధ్యాయ జిల్లా అధ్యక్షులు యాదయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బట్టి వెంకటరాములు,మరియు ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి మాదిగ, రాజకీయ పోరాట సమితి యూత్ అధ్యక్షులు కోటి అశోక్, కొత్తూరు గంగయ్య,అరుణతా, లలిత విద్యార్థుల జిల్లా అధ్యక్షులు విట్టల్ ఉపాధ్యాయ సంఘాలు విద్యార్థుల సంఘాలు అంబేద్కర్ సంఘాలు ఎమ్మార్పీఎస్ సంఘాలు దళిత సంఘాలు పాల్గొన్నారు దళిత అమ్మాయికి అయినా శ్యామల అవమానపరంగా జరిగిన దారుణాని ఖండిస్తూ ఆమెకు న్యాయం జరగాలని మరియు జిల్లాలో ఇలాంటి సంఘటనలు కాకుండా ఉండాలని హెచ్చరిస్తున్నాము కామారెడ్డి జిల్లా ఆర్ఎంపీ గెస్ట్ హౌస్ లో ప్రెస్ మీట్ జరిగింది బాధిత మహిళలకు కలిసి భరోసా ఇస్తూ ధైర్యం చెప్పడం జరిగింది లేనిచో పెద్ద ఎత్తున ఉదయ్కత చేస్తామని డిమాండ్ చేస్తున్నాం

# బడుగు బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్

-కాంగ్రెస్ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగు బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ అని పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు తెలిపారు. నేలకొండపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసారు. ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తరువాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ తోనే బడుగ బలహీన వర్గాల ప్రజల కష్టాలు దాదాపు తీరిపోనున్నాయని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు ఇస్తామని చెప్పి ప్రజలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్టు ఆరు గ్యారంటీలను కూడా వంద రోజుల్లో అమలు చేస్తుందన్నారు.

# పీవీకి భారతరత్న పట్ల పులిపాటి హర్షం

-ఎన్టీఆర్ కి కూడా భారత రత్న ప్రకటించాలి

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



బహుభాషా కోవిదుడు, తెలంగాణ ముద్దు బిడ్డ, భారత మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మహాత్మా గాంధీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పేర్కొన్నారు. వివిధ రంగాల్లో అశేషమైన కృషి చేసిన వారికే ఈ అత్యున్నతమైన పురస్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ గడ్డపై పుట్టి భారత ప్రధానమంత్రి స్థాయికి ఎదిగి ఒక ఆర్థికవేత్తగా, సంస్కరణల రూపకర్తగా విశేష కృషి చేసిన పీవీ నరసింహారావుకు సముచిత గౌరవం లభించిందని పులిపాటి తెలిపారు. అయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పుట్టి తెలుగు చలన చిత్ర రంగంలో విశేష అశేష ఖ్యాతిని అందుకొని ఆ తర్వాత రాజకీయంలో రాణించి ఏపీ ముఖ్యమంత్రిగా పని చేసిన మహానేత నందమూరి తారక రామారావుకు సైతం భారతరత్న పురస్కారాన్ని అందించాలని పులిపాటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలుగు రాష్ట్ర ప్రజలకు విభిన్నమైన పథకాలతో అనేక రకాలుగా సేవలందించిన నందమూరి కి భారతరత్న వంటి అత్యుత్తమ పురస్కారం దక్కాలని ఆయన అభిలషించారు.

# భయాందోళనకు గురి కావద్దు



పుకార్లను ప్రచారం చేయవద్దు

మంథని ఎస్ఐ సిహెచ్ కిరణ్ కుమార్ ప్రజాగొంతుక న్యూస్/మంథని/ఫిబ్రవరి 10

మంథని పట్టణం మండల ప్రజలు భయాందోళనలకు గురికా వద్దని, పిల్లలను ఎత్తుకుపోయే మూట తిరుగుతుందని పుకార్లను నమ్మవద్దు అలాగే ప్రచారం చేయవద్దని మంథని ఎస్ఐ కిరణ్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఇటీవలే వస్తున్నటువంటి వదంతాలు నమ్మి, ప్రజలు భయభ్రాంతులకు గురికా వద్దని ఆయన తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎవరైనా అనుమానితులుగా సంచరించినట్లయితే వెనువెంటనే 100 కు లేదా 8712656529 నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు రక్షణగా ఉందని, అనవసరపు భయాందోళనలు చెంది ఇతరులను కూడా భయభ్రాంతులకు గురి చేయవద్దని ఆయన కోరారు. పెట్రోలింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు మంథని మొత్తం పహారా కాస్తున్నారని ఆయన వివరించారు

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న రావడం హర్షనీయం

కె.వి రంగాకిరణ్‌లి బిజెపి జిల్లా అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్ /ఫిబ్రవరి 10 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం)

తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, దేశ ఆర్థిక సంస్కరణలకు పునాదివేసిన స్వర్గీయ భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ను ప్రకటించడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈరోజు కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రధానిగా పివి నరసింహారావు ఎంతో సేవ చేశారని , వారి సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఆయనను భారతరత్న అవార్డుకు ఎంపిక చేయడం పట్ల ప్రధాని నరేంద్ర మోడీకి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు . తెలంగాణ ప్రాంతానికి చెందిన పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు రావడం యావత్ తెలుగు ప్రజలకు దక్కిన గౌరవంగా అన్నారు. .అదేవిధంగా మాజీ ప్రధాని చరణ్ సింగ్ కు , వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ కు భారతరత్న ప్రకటించడం ఎంతో సంతోషదాయకమని అన్నారు ఈ ముగ్గురు దేశంలోనే అత్యుత్తమమైన భారతరత్న అవార్డుకు అర్హులని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పైడిపాటి రవీందర్, ,

బి జె వై ఎం జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ,పట్టణ ప్రధాన కార్యదర్శి అధిమొల రాములు, , మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు యండి సలీం,అఖిల్,ప్రదీప్ రెడ్డి,రాజేష్ రెడ్డి,



సాయి వికాస్,నికిల్ యాదవ్, పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కి భారతరత్న అవార్డు అభినందనీయం

-క్యాతనపల్లి మున్సిపాలిటీ.బిజెపి టౌన్ ప్రెసిడెంట్ వేముల అశోక్

రాష్ట్ర నాయకులు దుర్గం అశోక్

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ శనివారం.మాజీ ప్రధాని పివి నరసింహారావు కి

బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతరత్న అవార్డు ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని

బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్. బిజెపి రాష్ట్ర నాయకులు దుర్గం అశోక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.దేశాన్ని ప్రగతి బాట పట్టించి అపార మేధావిగా కీర్తి గడించిన తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహారావు ని కాంగ్రెస్ అగ్ర నాయకత్వం మర్చిపోయింది ముఖ్యంగా నెహ్రూ వారసులు ఎప్పుడు చులకనగానే చూశారు చివరికి ఆయన మరణించిన తర్వాత భౌతికాయాన్ని కూడా చూడడానికి రాలేదంటే వారికి పీవీ నరసింహారావు పట్ల ఉన్న అభిప్రాయం ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు కాంగ్రెస్ పార్టీ అనేక సందర్భాలలో పీవీ నరసింహారావు ని అవమానించగా ప్రస్తుతం బిజెపి నేతృత్వంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో పార్టీతో సంబంధం లేకుండా పీవీ నరసింహారావు విశేష సేవలను గుర్తించి భారతరత్న పురస్కారంతో గౌరవించింది. బిజెపి ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రదర్శించిందని పేర్కొన్నారు



ఈ కార్యక్రమంలో చెన్నూర్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్. బిజెపి పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి మాసు సత్యనారాయణ . బిజెపి నాయకులు వైద్య శ్రీనివాస్ . కుమ్మరి మల్లన్న రాంటేంకి ఉషన్న. ఊరుసన్న .తదితరు పాల్గొన్నారు.

## ఈనెల 12 నుంచి పెద్ద చింతరేవుల

# శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక గద్వాల టౌన్................

జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల

శ్రీ అంజనేయస్వామి వారి బ్రహ్మోత్సవములు

ఈ నెల 12నుండి 19 వరకు జరుగుతాయని దేవాలయ వ్యవస్థాపక వంశీయులు గిరి రావు, ఈవో కవిత తెలిపారు. ఈనెల 12న అంకురార్పణ ధ్వజారోహణం, 13న ఉపనయనం, తెప్పోత్సవం, పల్లకి సేవ, ప్రబొత్సవం, 14న రాత్రి 10 గంటలకు రథోత్సవం, 15 ప్రబోత్సవం, 16న అవభ్రుత స్నానం, 17న భీష్మాష్టమి, 18న మధ్యాహ్నావమి, 19న పల్లకి సేవ స్వస్తి వాచకం ఉంటాయని తెలిపారు. 12న ధ్వజారోహణ సందర్భంగా నూతన ధ్వజస్తంభం ప్రతిష్టించినందుల స్వామి వారు కులదేవతగా ఉన్న భక్తులు ఇంటి ఆడపడుచులకు నూతన వస్త్రములు పెట్టుకోవాలని తెలిపారు.

**స్వామి వారి చరిత్ర.**

జోగుళాంబ గద్వాల జిల్లా ధరూరు మండలం పెద్దచింతరేవుల గ్రామములో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి శ్రీ వ్యాసరాయల వారిచే ప్రతిష్టంపబడి శ్రీ శేషదాసుల వారిచే బాహ్య ప్రపంచానికి ఈ స్వామి దర్శన భాగ్యము కలిగినది.

శ్రీ శేషదాసుల వారి అసలు పేరు శేషగిరిరావు వీరు పెద్ద చింతరేవుల గ్రామము నుండి 10 కి.మీ. దూరములో గల ధరూరు గ్రామము పట్వారిగా పనిచేయుచుండిరి. ఈ మహ వ్యక్తికి గద్వాల సంస్థానము మహరాజు సోమ భూపాల్ నుంచి ఏదోక సందర్భములో అవమానము జరిగి పట్వారి పనిని త్యజించి సంసార జీవనముపై విరక్తి చెంది గద్వాల నుంచి అడవి ప్రదేశము అయిన ఇప్పటి పెద్ద చింతరేవుల గ్రామమునకు మరణించవలెనని వచ్చి అక్కడ పాముల పుట్టయందు చేయు పెట్టి దుఃఖిస్తూ నిద్రపోయేను. గాడ నిద్ర సమయములో శ్రీ ఆంజనేయస్వామి కలలో కనిపించి నేను ఈ పుట్టలో వున్నాను. పుట్టను తవ్వి తీసి నా సేవ చేయమని ఆజ్ఞాపించనైనది. మరుసటి రోజు పాముల పుట్టను తవ్వగా లోపల వున్న శ్రీ ఆంజనేయస్వామి దర్శన భాగ్యము లభించినది. ఆ రోజు నుంచి స్వామి వారికి రెండు రోజులు ఉపవాసముతో సేవ చేసినాడు. రెండవరోజు రాత్రి శ్రీ ఆంజనేయస్వామి వారు పెద్ద చింతరేవుల గ్రామము నుంచి3 కి.మీ. దూరంలో గల రేవులపల్లి గ్రామ పట్వారి అయిన తిమ్మయ్యకు కలలో కనిపించి శ్రీ శేషదాసుల వారి సేవ చేసి వారి తపస్సుకు సహకరించవలసిందిగా ఆజ్ఞాపించనైనది. స్వామి వారి ఆజ్ఞానుసారము మరుసటి రోజు పెద్ద చింతరేవుల గ్రామమునకు వచ్చి స్వామి వారికి నైవేద్యము సమర్పించి శేషదాసుల వారికి తినిపించి తాను తినుచుండేను.

కొన్ని రోజుల తరువాత పట్వారి తిమ్మయ్య ప్రజల సహకారముతో స్వామి వారికి చిన్న గర్భగుడి నిర్మించినారు.

ఈ విధంగా శ్రీ వ్యాసరాయల వారిచే ప్రతిష్టంపబడిన శ్రీ స్వామి వారు శ్రీ శేషదాసుల ద్వారా ప్రజలకు దర్శన భాగ్యము కల్పించినారు ఈ స్వామి ఉగ్రమూర్తి అయిందున ఇక్కడ



ప్రజలు స్వామి వారి పరిసర ప్రాంతములో సంచరించుటకు భయపడినారు. శ్రీ శేషదాసుల వారు తన తపస్సు శక్తిచే యంత్రప్రతిష్ఠ చేసి స్వామి వారిని ఉగ్రమూర్తి నుండి శాంత స్వభావమూర్తిగా మార్చినాడు. శ్రీ శేషదాసుల వారు ఇక్కడ 20 సం?లు కఠోర తపస్సు చేసి పండరిపురం పాండురంగస్వామి దర్శనము చేసుకోన్నారు. శేషదాసుల వారి కాల వ్యవధి (1802 నుండి 1885 వరకు). ఈ ఉత్సవాలకు తెలంగాణ, ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి మొక్కులు సమర్పించుకుంటారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్ పర్సన్ సరిత, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరుకానున్నారు.

# పదవ తరగతి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలి




-జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్.

ప్రజా గొంతుక గద్వాల టౌన్....................

జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు విద్యాదికారులు , ఉపాద్యాయులు, ప్రత్యేక అధికారులు అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు.

శనివారం ఐ డి ఓ సి సమావేశం హాలు నందు పదవ తరగతి ప్రత్యేక తరగతుల నిర్వహణ , పర్యవేక్షణ, తదితర అంశాలపై డిఈఓలు, ఎంఈఓ లు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నెలరోజులకు ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తక్కువ ఉత్తీర్ణత ఉన్న పాటశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని , స్పెషల్ అధికారులను నియమిస్తునట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక తరగతులకు హాజరై వంద శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఏమాత్రం హాజరు శాతం తగ్గకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మండలం, స్కూల్ వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని స్లిప్ టెస్టులు పెట్టారు , స్లిప్ టెస్టులు మొదలు పెట్టారా లేదా అని. హాజరు శాతం 50% కన్నా తక్కువగా ఉన్న విద్యార్థులు ఎంతమంది ఉన్నారూ వివరాలు ఇవ్వాలన్నారు, ఏ సబ్జెక్టులో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో వివరాలు తెలుసుకొని వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రిజల్టు తక్కువ ఉన్న స్కూల్స్ పై ప్రత్యేక శ్రద పెట్టాలని, విద్యార్థులకు అర్థమైయ్యే విదంగా విద్యానందించాలని సూచించారు. ముక్యంగా ఘట్టు, కె టి దొడ్డి మండలాల పై స్పెషల్ పోకస్ పెట్టాలని , ఉపాధ్యాయుల హాజరు శాతం పూర్తి స్థాయిలో ఉండాలని , టీచర్లు ఉంటేనే విద్యార్థులు ఉత్తీర్ణత లక్ష్యం వైపు ఉంటుందన్నారు.ఈ సంవత్సరం వందకు వంద శాతం ఫలితాలు జిల్లాకు రావాలని విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, డి.ఈ.ఓ ఇంచార్జ్ ఇందిర, మండల విద్యాదికారులు , ప్రధానోపాధ్యాయులు , జిల్లా స్పెషల్ అధికారులు పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఇ డి ఎస్సి కార్పోరేషన్ రమేష్ బాబు, డి పి ఓ శ్యాం సుందర్, నాగేంద్రం, ముసాయిదా బేగం, ఎస్తేర్ రాణి, శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి



-మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్.

ప్రజా గొంతుక గద్వాల టౌన్..................... మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది విధులతోపాటు తమ ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్తలను తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్ అన్నారు. శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణ లో డాక్టర్ కేర్ హెూమియోపతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పారిశుధ్య కార్మికులకు బీపీ, షుగర్ ఇతర పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బీఎస్. కేశవ్ బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకుని కార్మికులను ప్రోత్సహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు పనిలో పడి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. అందరు సంబంధించిన పరీక్షలు తప్పకుండా చేసుకోవాలని కోరారు. అలాగే ఎప్పటికప్పుడు మీ ఆరోగ్యానికి కావాల్సిన తగు జాగ్రత్తలు కూడా పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీను, మహేష్, పూడూరు కృష్ణ, శ్రీరాములు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు భగీరథ వంశీ, బంగి సుదర్శన్, తోటరాములు, మున్సిపల్ సిబ్బంది, వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా భూమిని పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి



తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్

అక్రమంగా భూమిని పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ శనివారం తరిగొప్పుల మండలం అబ్దుల్ నగరం గ్రామస్తులు తరలివచ్చి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అబ్దుల్ నగరం గ్రామంలో గల 5.11 ఎకరాల భూమిని 1985 లో బోగం గౌరమ్మ అనే వ్యక్తి నుండి కావటి భూమయ్య, వెంకటయ్య, సిద్దయ్య, ఎల్లయ్య, వీరయ్య రైతులు కొనుగోలు చేశారు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2019లో అక్రమంగా పట్టా చేసుకున్నాడని బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1985లో ఆ భూమి కొనుగోలు చేసామని ఆనాటి నుండి ఇప్పటివరకు అదే భూమిలో 35 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ ఉన్నామని అన్నారు. 2019లో ఒక వ్యక్తి వారికి తెలియకుండా అక్రమంగా పట్టా చేసుకున్నాడని అధికారులు స్పందించి అట్టి భూమిని తిరిగి వారికి ఇప్పించి వారికి న్యాయం చేయాలని కోరారు.

## అక్రమంగా భూమిని పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి




తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్:

అక్రమంగా భూమిని పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలంటూ శనివారం తరిగొప్పుల మండలం అబ్దుల్ నగరం గ్రామస్తులు తరలివచ్చి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. అబ్దుల్ నగరం గ్రామంలో గల 5.11 ఎకరాల భూమిని 1985 లో బోగం గౌరమ్మ అనే వ్యక్తి నుండి కావటి భూమయ్య, వెంకటయ్య, సిద్దయ్య, ఎల్లయ్య, వీరయ్య రైతులు కొనుగోలు చేశారు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 2019లో అక్రమంగా పట్టా చేసుకున్నాడని బాధితులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1985లో ఆ భూమి కొనుగోలు చేసామని ఆనాటి నుండి ఇప్పటివరకు అదే భూమిలో 35 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తూ ఉన్నామని అన్నారు. 2019లో ఒక వ్యక్తి వారికి తెలియకుండా అక్రమంగా పట్టా చేసుకున్నాడని అధికారులు స్పందించి అట్టి భూమిని తిరిగి వారికి ఇప్పించి వారికి న్యాయం చేయాలని కోరారు.

## ఇష్ట రాజ్యాంగ మొరం తవ్వకాలుపట్టుకున్న రెవెన్యూ పోలీస్ అధికారులు



(ప్రజా గొంతుక న్యూస్ జుక్కల్ ఫిబ్రవరి 10)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం గా బిచ్కుంద మండలంలోని రాజుల్ల గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ మొరం తవ్వకాలు చేస్తున్నారని స్థానికులు తెలపడంతో బిచ్కుంద రెవెన్యూ ఆర్ఐ రవీంద్రనాథ్,మరియు పోలీస్ ఏఎస్ఐ శంకర్ తన సిబ్బందితో కలిసి జెసిబి అక్రమ మొరం రవాణా తరలిస్తున్న ట్రాక్టర్లను బిచ్కుంద పోలీస్ స్టేషన్ కు తరలించారు.తరలించిన గంటలోనే నిండి ఉన్న ట్రాక్టర్లను కొంతమంది పెద్దల ఒత్తిడితో వాటిని వదిలేయడం పట్ల పలువురు స్థానిక ప్రజలు ప్రభుత్వ అధికారుల తీరు ఎలా పనిచేస్తుందో దీన్నిబట్టి అర్థమవుతుందని వాపోయారు.ఇకనైనా సంబంధిత ఉన్నత అధికారులు ఇలాంటి విషయంలో తగు చర్యలు చేపట్టాలని సంబంధిత గ్రామ ప్రజలు కోరారు.ఈ విషయంపై తహసిల్దార్ సురేష్ కు వివరణ అడగగా నేను విధుల్లో లేను రేపు ఆదివారం సెలవు దినం కావున సోమవారం ఏదైనా ఉంటే మాట్లాడుదాం అని సమాధానం ఇవ్వడం కోసమేరుపు ఈ విషయంలో ఎంతమంది అధికారులకు డబ్బు రూపంలో చేతి మార్పులు జరిగాయో అని స్థానిక ప్రజలు గుసగుసలాడుతున్నారు.

## ఆలూరి,కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఉత్తమ పత్రికా విలేకరి అవార్డు అందుకున్న రావుల వెంకటనారాయణ గౌడ్.



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు...

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన పాత్రికేయులు,భాషో పాధ్యాయులు రావుల వెంకటనారాయణ గౌడ్ ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ వారి ఉత్తమ పత్రికా విలేకరి 2024 పురస్కారాన్ని అందుకున్నారు. శనివారం హైదరాబాదు రవీంద్రభారతిలో ఆలూరి కల్చరల్, సోషల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహింపబడిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు సముద్రాల వేణుగోపాల చారి,ఆలూరి కల్చరల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఆలూరి విల్సన్, సినీ నటుడు మణిచందన్, నేపథ్య గాయకుడు త్రినాదేశ్వర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని రావుల వెంకటనారాయణ గౌడ్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పత్రికా రంగంలో తాను చేసిన విశిష్టమైన సేవలను గుర్తించి ఉత్తమ పత్రికా విలేకరి అవార్డును అందజేసిన ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి ...



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..

పుట్టిన శిశువుకు ఆరు నెలల తరువాత తల్లిపాలతో పాటు అనుబంధ పౌష్టికాహారాన్ని అందించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల అన్నారు శనివారం మండలంలోని జిన్నా యి చింత అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు అనంతరం మాట్లాడారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వద్ది రెడ్డి మధు సుధన్ రెడ్డి అంగన్ వాడి టీచర్ శశికళ తల్లులు పాల్గొన్నారు

## హాలియా మున్సిపాలిటీ చైర్మన్,వైస్ చైర్మన్ పై అవిశ్వాసం



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ హాలియా మున్సిపాలిటీ

హాలియా మున్సిపాలిటీ చైర్మన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య, వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ పై ఈరోజు హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ ని కలిసి అవిశ్వాసం తీర్మానం పెట్టాలని వినతిపత్రం ఇచ్చినారుఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, 2వ వార్డ్ ఎడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,మూడో వార్డు కౌన్సిలర్ అన్నేపాక శ్రీనివాస్,6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధా రాజా రమేష్ యాదవ్,7వ వార్డు పిల్లి చంద్రకళ ఆంజనేయులు,8వ వార్డు ప్రసాద్ నాయక్, 9వ వార్డు తక్కేళపల్లి ఎల్లమ్మవారితోపాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు తక్కేలపల్లి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పత్తి సాగు పై శిక్షణ




ప్రజా గొంతుక ప్రతినిధి/మాడుగుల పల్లి/ నల్లగొండ జిల్లా

కృషి విజ్ఞాన కేంద్రం, కంపసాగర్ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా, మాడ్గులపల్లి మండలం, ధర్మపురం గ్రామం లో అధిక సాంద్రత విధానం లో ప్రత్తి సాగు ఫై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా ఎస్ శ్రీనివాస రావు ప్రత్తి ని అధిక సాంద్రత విధానం లో సాగు చేసినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, మొక్కలు ఎత్తు పెరగకుండా చేపట్టాల్సిన యాజమాన్యం గురించి తెలియజేశారు. శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ ప్రత్తి లో ఎరువుల యాజమాన్యం గురించి, ప్రత్తి తర్వాత అపారల సాగు, ప్రత్తి కర్రను నేలలో కలియ దున్నడం వలన కలిగే లాభాల గురించి వివరించారు. మండల వ్యవసాయంధికారి సైదా నాయక్ పంటల సాగు లో నాణ్యమైన విత్తనాలా ఎంపిక గురించి వివరించారు. నూజివీడు విత్తన కంపెనీ సైదులు అధిక సాంద్రత విధానం లో వున్నా నూతన రకాలు వాటి వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ ఒ వేణుగోపాల్, యంగ్ ప్రొఫెషనల్ చక్రవర్తి, సాయికుమార్, సుశీల, ధర్మపురం గ్రామ ఎంపిటిసి కొత్త దశరథ, పి ఎ సి ఎస్ డైరెక్టర్ చింత రెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చింత రెడ్డి యాదగిరి రెడ్డి,రైతులు నవీన్ రెడ్డి నాగరాజు మరియు సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

తరిగొప్పుల, ప్రజా గొంతుక న్యూస్ :గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన తరిగొప్పుల మండలం బొంతగట్టు నాగారం గ్రామ ఏడుపోచమ్మల గుడి వద్ద చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి జరిగిన ఈ సంఘటనలో మండలంలోని బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన సుంకరి బాలయ్య (57) వ్యక్తిగత అవసరాల నిమిత్తం బొత్తలపర్రె గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్నాడు. జనగామ-హుస్నాబాద్ ప్రధాన రహదారి పై ఏడు పోచమ్మల గుడి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో బాలయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతిదేహాన్ని జనగామ ఏరియా హాస్పిటల్ కు తరలించారు. శనివారం మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ ఇది.

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్.



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు.

తెలంగాణ రాష్ట్ర 2024 బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన మధిర పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల కోసం 53196 కోట్లు. రైతుల కోసం నీటి పారుదల శాఖ కు 28024 కోట్లు.

2024-2025 రాష్ట్ర బడ్జెట్‌ను తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో సంక్షేమ రంగానికి పెద్దపీట వేశారని అన్నారు. బడ్జెట్‌లో పేద ప్రజలకు ఉపయోగపడే ఇందిరమ్మ ఇళ్లకు గృహ నిర్మాణానికి 7740 కోట్లు నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం మధిర ప్రాంత ప్రజలందరికీ గర్వంగా ఉంది అని అన్నారు.ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉండేలా ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి ఆర్థిక శాఖ మంత్రివర్యులు గౌరవనీయులు మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. ఎస్సి సంక్షేమం 21874 కోట్లు,

**ఎస్టీ సంక్షేమం 13013 కోట్లు,**

**మైనార్టీ సంక్షేమం 2262 కోట్లు,**

బీసీ సంక్షేమం 8 వేల కోట్లు. కేటాయించి అన్ని వర్గాలకు ప్రజలకు న్యాయం చేశారని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ప్రకటించినఆరు గ్యారెంటీల కోసం 53196 కోట్లు, రైతుల కోసం నీటి పారుదల శాఖ కు 28024 కోట్లు.నిధులు కేటాయించి రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉందని తెలియజేశారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి సూరం శెట్టి నాగభూషణం కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, నిడమనూరి వంశీకృష్ణ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ డివిజన్ కమిటీ అధ్యక్షులు బోల్లేద్దు రాజేంద్ర, మైలవరపు చక్రి మొదలవారు పాల్గొన్నారు.

## అఖిల భారత బంజారా సేవా సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ధనావత్ భాస్కర్ నాయక్



ప్రజా గొంతుక ప్రతినిధి షేక్ షాకిర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం

నాగార్జునసాగర్ నియోజకవర్గ అఖిలభారత బంజారా సేవా సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ధనావత్ భాస్కర్ నాయక్ నీ త్రిపురారం మండల కేంద్రంలో శాలువాతో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రతి గ్రామాలలో భోగ్ బండారు కార్యక్రమాలు ఘనంగా జరపాలని కోరారు.. ఈ కార్యక్రమంలోభారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రవికుమార్ నాయక్మరియు అఖిల భారత బంజారా సేవా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాబురావు నాయక్ మరియు తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచందర్ నాయక్.సర్పంచ్ పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## రామాజీపేట్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నియామకం.



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రిపోర్టర్ అనిల్ కుమార్

రాయికల్ మండల పరిధిలోని రామాజీపేట్ గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల వేణు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల డివిజన్ అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ను గ్రామ గ్రామాన బలోపేతం చేయడంలో భాగంగా గ్రామ కమిటీలు నియమించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులుగా కండ్లపెల్లి నరేష్ ,ఉపాధ్యక్షులుగా కండ్లపల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా మారంపల్లి రాజశేఖర్,కార్యవర్గ సభ్యులుగా బెక్కెం మనోజ్,బెక్కం సుశాంత్, కండ్లపల్లి అనిల్,మారంపల్లి నరసయ్య,లను నియమిస్తూ నియాకపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్,సీనియర్ నాయకులు పాలెపు బాలరాజు,రాజు,ప్రశాంత్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా సేవాసదనం నందు అన్న వితరణ







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం నెమలి కొనిజర్ల గ్రామ వాస్తవ్యులు నాదెండ్ల వెంకట సుబ్బారావు కృష్ణవేణి మరియు వారి కుమారుడు కీర్తన్ మధిర లోని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు. నాదెండ్ల వెంకట సుబ్బారావు కృష్ణవేణి మరియు కీర్తన్ మీకు మంచి ఆరోగ్యం,మంచి జ్ఞానం, మంచి చదువు, మీరు మంచి ఉన్నత స్థానంలో ఉండాలని మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాము.

నాదెండ్ల వెంకట సుబ్బారావు కృష్ణవేణి మరియు కీర్తన్ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు సేవాసదనం నిర్వాహకులు వారికిహృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు. తెలియజేశారు. అలాగే పెళ్లిరోజు పుట్టినరోజులు ఎవరైనా జరుపుకోదలుచుకుంటే మా సేవాసదనం నందు నిర్వహించుకుని మానసిక వికలాంగులకు తోడ్పాటు అందించగలరు. ఇట్లు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము,మధిర. 8328226423.

## రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్లో ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన మర్లపాడు విద్యార్థులు



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం నిర్వహించిన రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ హైదరాబాదులో ఎస్వీఎస్ గార్డెన్స్ హయత్ నగర్ లో హైదరాబాద్ డీఈవో ప్రారంభించగా నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్ట్ కు తెలంగాణలోని 33 జిల్లాల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం మరియు ప్రైవేట్ పాఠశాలలకు వేరువేరు విభాగాలలో విద్యార్థులు హాజరవుగా తెలుగు మీడియంలో మధిర మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మర్లపాడు హై స్కూల్ విద్యార్థులు ప్రథమ మరియు ద్వితీయ బహుమతులు సాధించడం జరిగింది.

ప్రథమ బహుమతిని పసుపులేటి నందిని, ద్వితీయ బహుమతి లక్కిరెడ్డి రామ్మోహన్ రెడ్డి లు సాధించి విజేతలుగా నిలిచి ప్రథమ బహుమతిగా 5000/- రూపాయలు ,ద్వితీయ బహుమతిగా 3000/- రూపాయలు విజేతలకు అందజేశారు. అలాగే విజేతల తల్లిదండ్రులను వేదికపై ప్రముఖ సంఘసంస్కర్త దాత శ్రీ నక్క శ్రీనివాస్ యాదవ్ ఘనంగా సన్మానించారు.విద్యార్థుల ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. భీమరాజు అదేవిధంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు కలవాల రమాదేవి హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభావంతులని జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. విద్యార్థులకు అభినందనలు తెలిపిన వారిలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు మరియు విద్యార్థులు ఉన్నారు.

## తోటి ఫోటోగ్రాఫర్ కి ఆపదలో మేమున్నాము మిత్రమా...!



ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం:

బచ్చన్నపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో10-02-2024. బచ్చన్నపేట మండలం. కట్కూరు గ్రామ నివాసి తమ్ముడి శ్రీకాంత్ బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి అనారోగ్యానికి గురైనాడు కాబట్టి చికిత్స నిమిత్తం అతనికి యూనియన్ తరపున 16000 రూపాయలు నగదు అందించడం జరిగినది ఇందులో పాల్గొన్న వారు బచ్చన్నపేట మండలం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్,సభ్యులు.బచ్చన్నపేట ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,సుత్రామే రమేష్. ప్రధాన కార్యదర్శి నీల కుమారస్వామి. ఆర్గనైజర్ మచ్చ సతీష్ కుమార్, అధ్యక్షులు రాపల్లి శాంతయ్య. మరియు సభ్యులు,రాపెల్లి సదానందం,రాపెల్లి శివ. కుందారపు దశరథ,గంగరబోయిన నరేష్, నరసింహులు,పవన్ దూడం మహేష్,గొల్లపల్లి సిద్దేశ్వర్,రా పెల్లి ప్రసాద్,తాడిచెట్టు భాస్కర్, తమ్ముడి రజినీకాంత్,ఎలికట్టే రాజు,గంగరబోయిన నరేష్, గంగరబోయిన పవన్,కర్రె నరేష్,బేతి సంతోష్, మంగళపల్లి నరసింహులు ,చెంచు స్వామి. పారుపల్లి గణేష్,వేముల గణేష్ , దేవిని ప్రసాద్, మహేశ్వరం పవన్,రేగొండ రాము తదితరులు పాల్గొన్నారు,ఇట్టి సహాయంలో జనగామ నుండి,ఉల్లంగుల వెంకటేశ్వర్లు,ఎర్రోజూ కృష్ణమోహన్,దాసు తదితరులు మండల ఫోటోగ్రాఫర్ కు సహాయం అందించారు.

## ఫిబ్రవరి 24 నుండి 27 వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ పరీక్షల నిర్వహణ....

జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

ప్రజా గొంతుక పెద్దపెల్లి :టెక్నికల్ సర్టిఫికెట్ పరీక్షలకు సంబంధించి జిల్లాలో టిటిసి డ్రాయింగ్, టైలరింగ్ పరీక్షలు ఫిబ్రవరి 24 నుండి 27 వరకు నిర్వహించ నున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు %ఋఋ.ఎంఫ్.వశ్రీఖఅస్త్రుఋ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నుండి హాల్ టికెట్స్ డౌన్లోడ్ చేసుకోవాలనీ, పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఇండియన్ మిషన్ ఉన్నత పాఠశాల (తెలుగు మీడియం) నందు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు పూటలా హాయ్యర్, లోయర్ గ్రేడ్ పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షలకు హాజరుకావాలని డి.మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## నూతన శివాలయంలో ఘనంగా పూజలు



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో నూతన శివాలయం నందు అన్న ప్రసాదములు అందజేసిన వారు బారతరాజు పార్వతి వెంకటరమణ

వారు మాట్లాడుతూ ఈ రోజు మా కుమారుని పుట్టిన రోజు సందర్భంగా శివ స్వాములకు అన్న ప్రసాదములు అందజేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమములో గురు స్వాములు బండి స్వామి, దొటి రమేశ్ వీరమల్లదాసు,చెరుకు లింగుస్వామి,శ్రీమన్నారాయణ,వైన్స్ వెంక్కన్న,రాములుగౌడ్,మధు, సుక్కయ్య,నరసింహా,సదానంద,సాయి,జింక వెంకటేష్, విఘ్నేష్, భాను, శివ,శ్రీను,అర్చకులు సంతోష్ కుమార్ సేవకురాలు లక్ష్మమ్మ శివ స్వాములకు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వ బడ్జెట్ పై హర్షం



మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్

ప్రజా గొంతుక ఓదెల :

ఓదెల మండలంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీట్లు పంపిణీ చేశారు 2024 -2025 తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం తొలి ప్రజా బడ్జెట్ లో 275891 కోట్లు వ్యవసాయ శాఖ19.746 కోట్లు రైతుల కోసం భారీ బడ్జెట్తో రైతులు సంతోషం పడుతు ఉన్నారని అన్నారు

తెలంగాణలో ప్రజలకు అనుగుణంగా భారీ బడ్జెట్ బడ్జెట్ కృషి చేసిన మన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి బట్టి విక్రమార్క కి మంత్రి వర్గ సభ్యులకు మండలిలో బడ్జెట్ ప్రవేశపెట్టిన దుద్దిల్ల శ్రీధర్ బాబు కి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరామరావు కి పెద్దపెల్లి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ , మాజీ ఎంపిటిసి వీరవేణి శంకర్ , కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగపూరి రవి , కర్రె లక్ష్మారెడ్డి , సుచుల సంపత్ , పెంద్యాల సదయ్య , గుజ్జుల పోషాలు , వీరవేణి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చలో నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ బారీ బహిరంగ సభ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిదిలో జయశ్రీ గార్డన్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం కృష్ణా ప్రాజెక్ట్ లను కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబి కి అప్పగించే చర్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 13 న నల్లగొండలో నిర్వహిస్తున్న బారీ బహిరంగ సభ విజయవంతం చేయుట గురుంచి. ఈ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బహిరంగ సభ ఇంచార్జీ శ్రీదర్ విచ్చేసి సమావేశం ఉద్దేసించి మాట్లాడుతూ ప్రజా ప్రతినిదులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన హక్కులు మనం కాపాడుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం మునిసిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,పెద్దింటి బుచ్చిరెడ్డి,బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, గుండేబోయిన వెంకటేష్,ఢిల్లీ మాధవరెడ్డి,బొంగు జంగయ్య,మల్లేశం, కౌన్సిలర్స్ పరమేష్ ,బాలకృష్ణ దయాకర చారి,బాలరాజు,నరసింహా, అల్మాసిపేట కిష్టయ్య,చిన్నం బాలారాజ్, వల్లందాస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ముడుపు అంటే ఏమిటి? అది ఎలా కడతారు.?

ప్రజా గొంతుక గద్వాల టౌన్...............

పిలిస్తే పలికే కలియుగ దైవం కోట్లాది భక్తులకు ఇల వేలుపు, ఆపద మొక్కులవాడు అనాథ రక్షకుడు, కొలిచిన వారికి కొంగు బంగారమైన శ్రీనివాసుడే కష్టంలో కడతేర్చే తమ దైవం అని భావించి స్వామి వారికి తమ కోరికలు చెప్పుకొని పూర్వం ముడుపు కట్టే వాళ్ళు .

ఎటువంటి సమస్యలకు ఈ ముడుపులు కట్టాలి అంటే వివాహంకోసం, వ్యాపార వృద్ధి కోసం, పిల్లల కోసం, ఉద్యోగం కోసం, ప్రమోషన్ కోసం, ఇల్లు కానీ స్థలం కానీ కొనడం అమ్మడం కోసం, ఉద్యోగం పొందటం కోసం, అనారోగ్యంతో ఉన్నవారికి బాగవ్వాలి అని, పంట నష్టం కలగ కుండా చేతికి రావాలి అని, ఆటంకంగా ఉన్న నిర్మాణం పూర్తి కావాలని, ఇటువంటి సమస్యలు ఉన్నవారు ఆ శ్రీనివాసుని కి ముడుపు కడతారు.

**ముడుపు ఎలా కట్టాలి ....**

వెంకటేశ్వరస్వామికి ముడుపు శనివారం రోజు ఉదయం నిత్య దీపారాధన చేసి ముందుగా వినాయకుడికి మీ కోరిక చెప్పి స్వామికి ముడుపు కడుతున్న సంకల్పము నెరవేరాలి అని కోరుకొని, ఒక తెల్లటి బట్టకి పసుపు తడిపి ఆరబెట్టినా బట్టని నాలుగు వైపులా కుంకుమ పెట్టి అందులో 11 రూపాయలు లేదా మీ స్థాయిని బట్టి కొంత డబ్బును స్వామిని స్మరించుకుంటూ పెట్టి మీరు ఎందుకు ముడుపు కడుతున్నారు మనసుపూర్తిగా భక్తిగా స్వామికి చెప్పుకుని డబ్బు పెట్టిన పసుపు బట్టని మూడు ముడులు వేసి స్వామి ఫోటో ముందు పెట్టాలి, కోరిక తీరాక ముడుపుతో దర్శనంకి వస్తాను అని ముందే మాటఇవ్వాలి, వెంకటేశ్వర స్వామి అష్టోత్తరం , గోవిందా నామాలు చదువుకొని స్వామి కి హారతి ఇచ్చాక ముడుపుకి కూడా



హారతి ఇచ్చి ఆ ముడుపు మీ పని అయ్యే వరకు స్వామి ముందే ఉండాలి.కోరిక తీరాక ఆ ముడుపు తీసుకొని తిరుమలకి దర్శనంకి వెళ్లి ముడుపుతో పాటు కొద్దిగా వడ్డీ కూడా కలిపి హుండీలో వేయాలి...

ఇది భక్తిగా నమ్మకంగా చేసిన వారికి వారి కోరిక నెరవేరుతుంది అని చెప్పబడుతుంది.

## చలో నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ బారీ బహిరంగ సభ



పజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిదిలో జయశ్రీ గార్డన్లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం కృష్ణా ప్రాజెక్ట్ లను కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబి కి అప్పగించే చర్యలను నిరసిస్తూ బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 13 న నల్లగొండలో నిర్వహిస్తున్న బారీ బహిరంగ సభ విజయవంతం చేయుట గురుంచి. ఈ కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బహిరంగ సభ ఇంచార్జ్ శ్రీదర్ విచ్చేసి సమావేశం ఉద్దేసించి మాట్లాడుతూ ప్రజా ప్రతినిదులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసి మన హక్కులు మనం కాపాడుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం మునిసిపాలిటీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,పెద్దింటి బుచ్చిరెడ్డి,బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, గుండేబోయిన వెంకటేష్,ఢిల్లీ మాధవరెడ్డి,బొంగు జంగయ్య,మల్లేశం, కౌన్సిలర్స్ పరమేష్ ,బాలకృష్ణ దయాకర చారి,బాలరాజు,నరసింహా, అల్మాసిపేట కిష్టయ్య,చిన్నం బాలారాజ్, వల్లందాస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్ సి)



ఈవీఎంల ఎఫ్.ఎల్.సీ రికార్డులను పరిశీలించిన కలెక్టర్ సి.హెచ్. శివలింగయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్లో ఈవీఎం యంత్రాల (ఎఫ్ఎల్ సీ) ప్రక్రియ 6వ రోజు కొనసాగింది.ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల,సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య పరిశీలించారు.ఈ తనిఖీ ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రికార్డులను పరిశీలించి సాంకేతిక నిపుణులకు పలు సూచనలు చేశారు.ఈ నెల 14 లోగా ఎఫ్ఎల్ సీ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ మొదటి దశ తనిఖీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి. రవీందర్,సాంకేతిక నిపుణులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనసుతో ప్రతిక్షణం ప్రజా సేవలో ఉన్న వ్యక్తి సి.ఐ శ్రీనివాస్



ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

మంచి మనసుతో ప్రతిక్షణం ప్రజా సేవలో ఉన్న వ్యక్తి సి.ఐ శ్రీనివాస్ అని ఎన్.ఎస్.యూ.ఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభిగౌడ్ అన్నారు.సి.ఐ శ్రీనివాస్ యాదవ్ జనగామ నుండి రఘునాథపల్లికి బదిలీ అయిన సంధర్బంగా వారిని కలిసి వారితో పాటు అక్కడ శివాలయంలో పూజలు చేయించడం జరిగింది.వారు ఎక్కడ ఉన్నా వారు ఎక్కడ ప్రజలకి న్యాయం చేస్తూ సేవాలందించాలని కోరుకున్నట్లు తెలిపారు.

## భువనగిరి ఎంపీ బిఆర్ఎస్ టికెట్ డా.మాచర్ల బిక్షపతి ముదిరాజ్ కు కేటాయించాలి

- తెలంగాణ ముదిరాజ్ మహ సంఘం

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:



దేశంలో త్వరలో జరగనున్న 2024 ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుండి ఎం.పి అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ నుంచి జనగామ కు చెందిన ప్రముఖ వైద్యులు,విద్యావంతులు,మాజీ సైనికులు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి ముదిరాజ్ కేటాయించాలని తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం ఆద్వర్యంలో బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కేసిఆర్ కు పంపిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.వినతిపత్రంలోని వివరాలు ఇలా ఉన్నాయి.తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పెద్ద జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఒక టికెట్ కూడ కెటాయించ లేదని పేర్కొన్నారు.అయినప్పటికీ భవిష్యత్తులో అవకాశం ఇస్తారని చాలామంది బిఆర్ఎస్ పార్టీలో చేరారని,తమరి ఆహ్వానాన్ని

మన్నించి తెలంగాణ టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరిన వీరికి రాజ్యసభ సీటు కేటాయించాలని కోరారు.ముదిరాజులు అత్యంత అధిక జనాభా గలిగి ఓటు బ్యాంక్ కలిగిన మల్కాజ్గిరి,మహబూబ్నగర్, చేవెళ్ల,జనగామ నియోజకవర్గాల్లో ముదిరాజులకు ఎంపీ సీట్లు కేటాయించాలని కోరారు.మహబూబ్నగర్ నుండి ఎర్ర శేఖర్ ముదిరాజు,చేవెళ్ల నుండి తలారి మల్లేష్ ముదిరాజ్,భువనగిరి నుండి కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అభ్యర్థిత్వాన్ని పరిశీలించి ఎం.పి. సీటు కేటాయిస్తే భారీ మెజారిటీతో గెలిపిస్తామని వినతిపత్రంలో కోరారు.వినతిపత్రం పత్రం పంపిన వారిలో తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్,కో కన్వీనర్ అల్లుడు జగన్ ముదిరాజ్,సమన్వయ కర్త బొక్క శ్రీనివాస్ ముదిరాజ్,ఉప్పరనేని రంజిత్ ముదిరాజ్ ఉన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగాలు జనగామ యువతకే ఇవ్వాలి



- జనగామ జిల్లా జె.ఏ.సి

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

జనగామ జిల్లాలో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగ అవకాశాలు జనగామ యువతకు ఇవ్వాలని,వేరే జిల్లాల నుంచి నియామకాలు చేస్తున్నారన్న సమాచారంతో జనగామ జిల్లా జె.ఏ.సి కన్వీనర్ మంగళంపల్లి రాజు ఆధ్వర్యంలో శనివారం జనగామ ప్రభుత్వ మెడికల్ కాలేజీ సందర్శించారు.మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ అందుబాటు లో లేకపోవడంతో హాస్పటల్ సూపరిండెంట్ ని కలిసి జనగామ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జె.ఎ.సి నాయకులు టీ.జీ.వి.పి. జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తిక్, జిల్లా కార్యదర్శి తుంగ కౌశిక్,జయాల అరుణ్,కందుకూరి అరుణ్,విజయ్, వంశీ,కృష్ణ,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించాలి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

బంజారాల ఆరాధ్యదైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి జయంతి ఫిబ్రవరి 15 న ప్రభుత్వ సెలవు దినంగా వెంటనే ప్రకటించాలని మరియు

భాగ్యనగరం నడిబొడ్డున 108 అడుగుల సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ప్రభుత్వం ప్రతిష్టించాలని గత 10 రోజులనుండి ముఖ్యమంత్రి ని కలిసి వినతిపత్రం అందచేయడానికి ఎన్ని ప్రయత్నాలుచేసిన ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది అనుమతి ఇవ్వకపోవడంతో అసెంబ్లీ జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉండగా ముందస్తుగా బిజెపి ఎస్టీ మోర్చా నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం అన్నారు.అరెస్టయిన వారిలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు బానోత్ రామకోటి నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య,పట్టణ అధ్యక్షులు తిరుపతి మధు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ లు ఉన్నారు.

## శ్రీ అరబిందో స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ :

జిల్లా కేంద్రంలోని శ్రీ అరబిందో స్కూల్ లో

శనివారం ఏర్పాటు చేసిన వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్యే పల్లాకు ఘనంగా విద్యార్థులతో కలిసి పాఠశాల యాజమాన్యం స్వాగతం పలికారు..ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యంతో కలిసి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## రాష్టస్థాయి పోటీలకు ఎంపికైన సిద్దార్థ స్కూల్ విద్యార్థిని






ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల

జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పలు విభాగాల్లో నిర్వహించిన పోటీలకు జిల్లా నుండి 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కాగా పెయింటింగ్ విభాగం నుండి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనుటకు పట్టణంలోని సిద్దార్థ హైస్కూల్ లో చదువుతున్న అల్లె హర్షిత ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలాజీ దామోదర్ తెలిపారు. కాగా జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక్కో విభాగం నుండి ముగ్గురు చొప్పున 12 మందిని, న్యాయనిర్ణీతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన హర్షితను ఈ సందర్బంగా కరస్పాండెంట్ దామోదర్, ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

## విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలి



ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి.ఇరుగు పుల్లారావు

నూతన పాఠశాలలు అవసరం లేదు. ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయండి.

టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల యూనిట్

రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ లో విద్యారంగానికి మొత్తం బడ్జెట్లో ఏడున్నర శాతం కేటాయింపులు మాత్రమే చేశారని ,కొఠారి కమిషన్ చెప్పినట్లు ముప్పై శాతం కాకున్నా కనీసం ఇరవై శాతమైనా కేటాయించాలని, మండలానికి ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తామని, పైలెట్ ప్రాజెక్టుగా స్కూల్స్ ఏర్పాటు చేయుట కొరకు 500 కోట్లు కేటాయించారని, తెలంగాణలో నూతనంగా పాఠశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదని, ఉన్న పాఠశాలలనే దశలవారీగా పబ్లిక్ స్కూల్స్ గా మారిస్తే సరిపోతుందని, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసి, మౌలిక సౌకర్యాలను కల్పించి, పర్యవేక్షణ యంత్రాంగాన్ని పటిష్టం చేస్తే విద్యారంగం అభివృద్ధి అవుతుందని టీఎస్ యుటియఫ్ ఎర్రుపాలెం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బండారు నాగరాజు అనుమోలు కోటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సేవలల్ మహారాజ్ జయంతి రోజు సెలవు ప్రకటించాలి

**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు విక్కి నాయక్**

ప్రజా గొంతుక, పరిగి డివిజన్ ప్రతినిధి: (విజయ్ కుమార్)



పరిగి నియోజకవర్గ, చౌడపూర్ మండల పరిధిలోని, లింగంపల్లి గ్రామంలో, విలేకరు సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు విక్కినాయక్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 15న నిర్వహించే గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతిని సీఎం రేవంత్ రెడ్డి సెలవు దినంగా ప్రకటించాలని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు విక్కినాయక్ డిమాండ్ వ్యక్తం చేశారు, సంక్రాంతి రంజాన్ క్రిస్మస్ కు సెలవులు ప్రకటించినట్లే గిరిజనుల పూజించే సేవాలాల్ మహారాజ్ జయంతికి కూడా సెలవు దినంగా ప్రకటించాలన్నారు మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో జయంతి ఉత్సవాలను నిర్వహించి నిధులు విడుదల చేసి బంజారా జాతిపై ఉన్న ఔన్నత్యాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు అదేవిధంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో సేవాలాల్ జయంతి ఉత్సవాలను సెలవు దినంగా ప్రకటిస్తామని ఇచ్చిన ఆ మీని నెరవేర్చాలని కోరారు సెలవు ప్రకటించే వరకు ప్రభుత్వంతో ఫైట్ చేస్తామన్నారు.

## నేడు పాపన్నపేటకు దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రక



పాపన్నపేట ప్రజా గొంతుక న్యూస్ :

సంకల్పదీక్షతో అంతా సన్నద్ధమేపర్జన్య గర్జనై ఘాఘనమనే విజయన్ని దీక్షగా చెప్పటి ముగిసిన అసెంబ్లీ ఎన్నికలలో కష్టపడిన కార్యకర్తలందరికీ మరియు పార్టీ అభిమానులుకు పాత్రికేయ సోదరులకు ధన్యవాదాలు తెలుపుతూ.ప్రజా జీవితంలో ఉన్నప్పుడు గెలుపు ఓటములు సహజమని. ప్రజా సమస్యల పరిష్కారానికి

ఎల్లప్పుడూ నేను సిద్ధంగా ఉంటానని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా అందరం స్వయంకృషితో కష్టపడి కలిసికట్టుగా మెదక్ నియోజకవర్గలో బిజెపి పార్టీని అత్యధిక మెజారిటీతో విజయదుదింభం మోగించాలని ఉద్దేశంతో దుబ్బాక మాజీ శాసనసభ్యులు రఘునందన్ రావు గారు మొట్టమొదటగా పాపన్నపేట మంజీర ఫంక్షన్ హాల్ నుంచి ఈ ఒక్క ఆత్మీయ సమావేశం కార్యక్రమం ప్రారంభిస్తున్నారు. మరియు తెలంగాణ రాష్ట్రంలో కేంద్రం నుంచి బిజెపి పార్టీ అందిస్తున్న ఉచిత పథకాలపై ముందు ముందు చేపట్టే కార్యకలాపాలను కూడా తెలియజేయడం జరుగుతుంది.కావున బిజెపి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు. పాత్రికేయ మిత్రులు .అభిమానులందరు విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నాను

## గ్రామీణ బంధును విజయవంతం చెయ్యాలని ఎంఈఓ కు వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ప్రతినిధి

పారిశ్రామిక సమ్మెకు పి డి ఎస్ యు పివైఎల్ సంపూర్ణ మద్దతు.తెలియజేస్తుంది

ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంధు పారిశ్రామిక సమ్మెకు మద్దతుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ( పిడిఎస్యు),ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామము దానిలో భాగంగానే విద్యాసంస్థల బంద్ కు సహకరించాలని స్థానిక మండల విద్యాధికారి ఎం ఈ ఓ కి వినతి పత్రం సమర్పించడం జరిగినది.అనంతరం చిరిగిడి నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పిఓఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ మాట్లాడుతూ రైతుల నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 14 నెలలు ఢిల్లీలో వీరోచిత పోరాటం చేసి రైతుల వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టిన ఘనత రైతులకు ఉన్నదని తిరిగి నరేంద్ర మోడీ మళ్ళీ ఆ చట్టాలను తీసుకురావడం కోసం ప్రయత్నం చేస్తున్నాడని, కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబరు కోడ్లను రద్దు చేయాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మహిళలను రక్షించాలని నూతన విద్య విధానం 2020 ను రద్దు చేయాలని యువకులని పక్కదోవ పట్టించే మద్యపానంపై కట్టడి చర్యలు చేయాలని కులం మతం పేరుతో నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ మతోన్మాదం ని పెంచి పోషించడాని వ్యతిరేకించాలని దానిలో భాగంగానే విద్యార్థి యువకులు ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిరిగిడి నరేష్ రాజు. రమేష్. బాలరాజు. రాజేష్.సమ్మయ్య. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పొల్యూషన్ బోర్డులో మాడ్గుల రైతులు ఫిర్యాదు




కల్వకుర్తి ఫిబ్రవరి 11ప్రజా గొంతుక ప్రతినిధి బివి పార్థు

మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామ శివారులో ఉన్న కంపెనీని మూసివేయాలని పొల్యూషన్ బోర్డ్ అధికారులకు శనివారం కోర్ర తండాకు చెందిన బాలు నాయక్ ఆధ్వర్యంలో కొలుకులపల్లి గ్రామస్తులతో కలిసి పొల్యూషన్ బోర్డ్ లో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కంపెనీ నుండి వెలువడే దుర్వాసనకు చుట్టుపక్కల పొలాల రైతులు అనారోగ్యానికి గురై అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. పొల్యూషన్ బోర్డ్ అధికారుల తక్షణమే స్పందించి కంపెనీ మూసివేయాలని సంబంధిత అధికారం కోరుతున్నారు. జింకల లక్ష్మయ్య,నక్క జంగయ్య,ఎం దుర్గయ్య,సూర్య నాయక్,ఎస్ రామస్వామితదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిడిగొండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు





ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూకల బాల్రెడ్డి, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, జనగామ నియోజకవర్గంకిసాన్ కోఆర్డినేటర్ జంగిటి నరేష్, ఓబిసి జిల్లా వైస్ చైర్మన్ చెరుకురి శ్రీనివాస్ శాలువలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పార్టీ అధికారంలో లేనప్పటి నుండి ఇప్పటివరకు పార్టీని నమ్ముకుని ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తులలో నిడిగొండ శ్రీనివాస్ ఒక్కరని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేసిన వ్యక్తి అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ గా ఉంటూ మండలంలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నిడిగొండ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

బచ్చన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ



శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట ప్రెస్ క్లబ్( రిజిస్ట్రేషన్ నెంబర్272/2023) మండల అధ్యక్షుడు జంగిలి సాయిబాబా, గౌరవ అధ్యక్షులు వనమైన వెంకటేష్ గౌడ్, చింతల మధు కృష్ణ కర్రె సంపత్, అల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.

### ఎలాంటి అనుమతి లేకుండా, ఆపరిశుభ్ర వాతావరణంలో

# ఐస్ క్రీమ్స్ నిలువ ఉంచిన వ్యక్తి పట్టివేత

**-నిందితుడు గంధం వరప్రసాద్ ను అరెస్టు చేసిన టాస్క్ ఫోర్స్ బృందం**

వరంగల్, ఫిబ్రవరి 10 (ప్రజా గొంతుక):

గ్రేటర్ వరంగల్ నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల లో అపరిశుభ్ర ఐస్ క్రీమ్స్ తయారు చేసే వారిపై శనివారం టాస్క్ ఫోర్స్ బృందం దాడులు నిర్వహించడం జరిగింది. నాణ్యత లేని, ఎలాంటి అనుమతులు లేకుండా, ఆపరిశుభ్ర వాతావరణంలో ఐస్ క్రీమ్స్ నిలువ చేస్తున్నట్టు టాస్క్ఫోర్స్కు అందిన విశ్వసనీయ సమచారం మేరకు ఏ మధు సుదన్, ఏసిపి సూచనల మేరకు టాస్క్ఫోర్స్ బృందం మరియు ఫుడ్ సేఫ్టీ అధికారులు, నకిలీ ఐస్ క్రీం లను నిలువ ఉంచిన 1. గంధం వరప్రసాద్ %బా/శీ% రాజయ్య, వయస్సు: 30 సంవత్సరాలు, కులం: బెడ బుడిగజంగం , %బాషి%: ఐస్ క్రీమ్ వ్యాపారం %తీ/శీ% బాలాజీ నగర్, ఎనుమాముల, మరియు అతని దుకాణం నుండి రూ.29.250/- విలువైన నకిలీ ఐస్ క్రీం లు మరియు నిషేధిత ప్లాస్టిక్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడు గంధం వరప్రసాద్ ను విచారించగా, ఎలాంటి ఫుడ్ లైసెన్స్ లేకుండానే తన ఐస్క్రీం కంపెనీలో ఐస్క్రీమ్లు మ్యాంగో, చాకో బార్, కోన్, గ్రేప్, స్ట్రాబెర్రీ, కుల్ఫీ, కప్ ఐస్క్రీమ్లను నిలువ చేశాను అని. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలను టార్గెట్ చేస్తూ.. ప్రజలకు నకిలీ ఐస్క్రీమ్లను గుర్తించడం కష్టతరంగా మారడంతో నిందితుడు ఆ ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్న వారి ఆరోగ్యాన్ని చెడగొడుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు ఇలాంటి ఐస్ క్రీమ్ తీనడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. ప్రజలకు ఏ. మధు సుధన్, టాస్క్ ఫోర్స్, ఏసిపి విజ్ఞప్తి ఈ విషయంలో ప్రజలు అధీకృత అవుట్లెట్లలో మాత్రమే నిజమైన ఐస్ క్రీం ఉత్పత్తులను కొనుగోలు చేయాలని మరియు సంబంధిత కంపెనీలు తమ ఉత్పత్తుల యొక్క వాస్తవికతకు సంబంధించిన సమాచారాన్ని వార్తాపత్రికలలో మరియు ఎలక్ట్రానిక్ మీడియా



ద్వారా ప్రచురించడం ద్వారా ప్రజలకు నిజమైన ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి వీలుగా అందించాలని కూడా తెలిపారు. నగరంలో నకిలీ ఉత్పత్తుల సమచారం తెలియజేస్తే, వారీ పై టాస్క్ఫోర్స్ కటిన చర్యలు తీసుకుంటోంది. అందువల్ల ప్రజలు తమ ఆరోగ్యాన్ని మరియు ప్రత్యేకంగా తమ పిల్లలను కాపాడుకోవడానికి నిజమైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని మరోసారి తెలిపారు. ఈ ముఠా ను పట్టుకోవడంలో ప్రతిభ కనబర్చిన టాస్క్ ఫోర్స్ టీమ్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై నర్సింహా రావు మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిని అభినందించడం జరిగింది.

## డి నాగారంలో కుక్కల దాడిలో వ్యక్తికి గాయాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్:

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం డి నాగారం గ్రామములో కుక్కలు సైర విహారం చేస్తున్నాయి. శనివారం రోజున జిన్నమొని నరసింహా స్వామి అనే వ్యక్తి పై దాడి చేశాయి.కాలు తొడను పట్టి పికాయి దాని వల్ల అతను గాయలపాలుఅయినాడు.వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లడం జరిగినది.కుక్కలదాడిలో గాయాలపాలైన వ్యక్తి చౌటుప్పల్ లోని ప్రభుత్వ దవాఖానకు వెళ్ళడం జరిగింది.అక్కడి డాక్టర్లు పరీక్షించి కుక్క కాటు సూది ఇవ్వడం జరిగిందనీ అన్నారు. కుక్కల వల్ల దాడులు ఇంతకు ముందు కూడా చిన్నపిల్లల మీద జరిగాయని కానీ ఎవ్వరికీ చెప్పినా పలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా గ్రామంలో కుక్కలు విపరీతంగా గుంపులు గుంపులుగా గ్రామంలో తిరుగుతు దాడులు చేస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు.గ్రామ ప్రజలను కుక్కల దాడుల నుండి కాపాడాలని అధికారులను కోరారు.

## పీవీకి భారతరత్న పట్ల పులిపాటి హర్షం

**-ఎన్టీఆర్ కి కూడా భారత రత్న ప్రకటించాలి**






**ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం**

బహుభాషా కోవిదుడు, తెలంగాణ ముద్దు బిడ్డ, భారత మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మహాత్మా గాంధీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పేర్కొన్నారు. వివిధ రంగాల్లో అశేషమైన కృషి చేసిన వారికే ఈ అత్యున్నతమైన పురస్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ గడ్డపై పుట్టి భారత ప్రధానమంత్రి స్థాయికి ఎదిగి ఒక ఆర్థికవేత్తగా, సంస్కరణల రూపకర్తగా విశేష కృషి చేసిన పీవీ నరసింహారావుకు సముచిత గౌరవం లభించిందని పులిపాటి తెలిపారు. అయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పుట్టి తెలుగు చలన చిత్ర రంగంలో విశేష అశేష ఖ్యాతిని అందుకొని ఆ తర్వాత రాజకీయంలో రాణించి ఏపీ ముఖ్యమంత్రిగా పని చేసిన మహానేత నందమూరి తారక రామారావుకు సైతం భారతరత్న పురస్కారాన్ని అందించాలని పులిపాటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలుగు రాష్ట్ర ప్రజలకు విభిన్నమైన పథకాలతో అనేక రకాలుగా సేవలందించిన నందమూరి కి భారతరత్న వంటి అత్యుత్తమ పురస్కారం దక్కాలని ఆయన అభిలషించారు.

## ఈనెల 16న డిహెచ్ నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కార్యాలయం "ముందు సమ్మె విజయవంతం చేయాలి"

**-నర్సంపేట డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ డి.ఐ.ఓ డాక్టర్. ఐ. ప్రకాష్ లకు**

**-సమ్మె నోటీసులు అందజేసిన**

**-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



**వరంగల్, ఫిబ్రవరి 10 (ప్రజా గొంతుక):**దేశవ్యాప్త సమ్మె లో భాగంగా ఎన్.హెచ్.ఎం అల్ క్యాడర్స్ ఉద్యోగులు 16 ఫిబ్రవరి 2024 హైదరాబాద్ డి.హెచ్. నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర కార్యాలయం ముందు సమ్మె విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపునిచ్చారు. ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు డిసెంబర్ మరియు జనవరి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని రామ రాజేష్ కన్నా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విద్యాసాగర్ రెడ్డి, మెరుగు అనిల్ కుమార్, నుర సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సారెస్పీ కెనాల్ లో కాలుజారి తమ్ముడిని కాపాడబోయి అన్న మృతి

ప్రజాగొంతుక /ఇబ్రహీంపట్నం



ఇబ్రహీంపట్నం మండలంలోని నిజాంబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన రొయ్యల గణేష్(27) వయస్సు గురువారం రోజున ఉదయము 11:00 గంటలకు అతని తమ్ముడు అవసరం నిమిత్తం తిమ్మాపూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ లో నీళ్ల కోసమని దిగాగా ప్రమాదవశాత్తు కాలు జారి పడగ అతణ్ణి కాపాడబోయి మృతుడు అట్టి నీళ్లలో కొట్టుకు పోయినాడు .తర్వత ఈరోజున ఉదయము 09:00 గంటలకు ఇబ్రహీంపట్నం గ్రామ శివారులోని కెనాల్ లో మృత్యుదేహం లభ్యమైంది మృతుడికి భార్య కూతురు ఉన్నారు తల్లి రొయ్యల గోదావరి ఫిర్యాదు ఇవ్వగా ఏసై రామయ్య కేసు నామోదు చేసి శవపంచనామ నిర్వహించనైనది.

## కొత్తగూడెం ఏరియాలోని డిపార్ట్మెంట్స్ మరియు జిఎం
# ఆఫీస్ నందు మల్టీ డిపార్ట్మెంట్ టీం సభ్యుల సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ /ఫిబ్రవరి 10 /

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సింగరేణి కాలరీస్ సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు దిశా నిర్దేశాలతో కొత్తగూడెం ఏరియాలోని డిపార్ట్మెంట్స్ మరియు జిఎం ఆఫీస్ నందు పనిచేయు ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశంను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం షాలేం రాజు మాట్లాడుతూ2024 ఫిబ్రవరి 5 నుండి 2024 ఫిబ్రవరి 10 వరకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం మన కొత్తగూడెం ఏరియా నందు జరుపుకుంటున్నట్లుగా అందులో భాగంగా చివరి రోజున ఈరోజు డిపార్ట్మెంట్స్ మరియు జిఎం ఆఫీస్ నందు పనిచేయు ఉద్యోగులకు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, బొగ్గు వినియోగత పెరిగినందువలన నాణ్యతతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేసి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును రవాణా చేసి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో అధిగమించి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని మన సంస్థ, మన గని మన బాధ్యతలను వివరించే ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా మన సంస్థ యొక్క స్థితిగతులను తెలుసుకొనుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అలాగే ప్రతి ఒక్కరూ అంకితభావంతో సమిష్టి కృషితోనే ఇది సాధ్యమని, నాణ్యత గల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను పెంచుదాం మరియు సంస్థను ముందుకు తీసుకుపోదాం అని తెలియజేయడం జరిగింది. జిఎం ఆఫీస్ నందు పని చేయు ఉద్యోగులకు సంస్థ ఉత్పత్తిలో ఆఫీస్ సిబ్బంది పరోక్షంగా పాలి భాగస్తులు అవుతారని మరి ముఖ్యంగా పర్సనల్ డిపార్ట్మెంట్, సివిల్ డిపార్ట్మెంట్ మరియు ఫైనాన్షియల్ డిపార్ట్మెంట్ వారిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సమస్యలతో వచ్చిన ఉద్యోగాలకు సానుకూలంగా స్పందించి వారి యొక్క సమస్యలను త్వరితగతిన పూర్తి చేసి వారికి ఉపయోగపడేలా ఉండాలని మరియు సమయపాలనతో ఖచ్చితమైన పని సమయాలను పాటిస్తూ వారికి కేటాయించిన విధులను నిర్వహించి సింగరేణి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు.




అనంతరం డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్ గారు మల్టీ డిపార్ట్మెంట్ టీం సమావేశం యొక్క ఉద్దేశమును అనగా సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత, మిషనరీ పనితనం, ఉత్పత్తి వ్యయం మరియు ఉద్యోగుల సంక్షేమ కొరకు సింగరేణి సంస్థ తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన ఉద్యోగులందరికీ వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు ఎస్ ఓ టు జిఎం జీవీ.కోటిరెడ్డి, ఎజిఎం (ఫైనాన్స్) కే. హనా సుమలత, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, పర్సనల్ మేనేజర్ బి. శివ కేశవరావు, ఆర్.సి.హెచ్.పి ఇంచార్జ్ ఎస్.కే. కరిముల్లా, ఏరియా వర్క్ షాప్ ఇంచార్జ్ టి.శ్రీకాంత్, జిఎం ఆఫీస్ లోని అధికారులు మరియు ఇతర ఉద్యోగులు, సూపర్వైజర్లు మరియు అధికారులు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏడుపాయల దేవస్థానం అభివృద్ధికి చొరవ చూపండి



- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి పత్రాని అందజేసిన మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్

పాపన్నపెట్ ప్రజా గొంతుక న్యూస్ :

మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గభవాని దేవస్థానం ను సుందరీకరణగా తీర్చిదిద్దడమే కాకుండా తెలంగాణకే తలమానికంగా ఏడుపాయల దేవస్థానం అభివృద్ధికి చొరవ చూపాలని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ శనివారం అసెంబ్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి పత్రాని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ మెదక్ జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ 1 జిల్లాగా తీర్చిదిద్దడమే ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన తెలిపారు. ఏడుపాయల వన దుర్గమాతను తెలంగాణ రాష్ట్రమే కాకుండా చుట్టూ ప్రక్కల ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక నుండి భారీగా భక్తులు తరలివస్తుంటారని, వారికి తాత్కాలికంగా మౌలిక వసతులు కాకుండా పర్మనెంట్ గా వసతులు కల్పించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించానని ఆయన పేర్కొన్నారు.

## మద్యం సేవిచడానికి డబ్బులు అడిగేతే ఇవ్వనందుకు గోడలితో అక్కను నరికిన తమ్ముడు



తొర్రర్, ఫిబ్రవరి 10(ప్రజా గొంతుక )

తోరూర్ మండలం మాటేడు గ్రామానికి చెందిన మహంకాళి వెంకన్న తండ్రి పేరు బిక్షం వయసు 45 సంవత్సరాలు అను అతడు తన సొంత అక్క దూడపాక ఉప్పలమ్మ ను తేదీ: 6/2/ 2024 నాడు సాయంత్రం మద్యం సేవించడానికి డబ్బులు

అడిగితే ఇవ్వనందుకు మాటువేసి మాటేడు ఎస్సీ కాలనీ అంబేద్కర్ బొమ్మ వద్ద గొడ్డలితో మెడపై నరికి హత్య ప్రయత్నం చేసిన మహంకాళి వెంకన్న ను అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగింది అని ఎస్ ఐ.జగదీశ్ తెలియజేశారు.

## ప్రజాహిత అంశాలకు బడ్జెట్ కేటాయింపు జరపడం హర్షణీయం

- కేటాయింపులతోనే సరిపెడితే సరిపోదు
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 10/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(కొత్తగూడెం)



ప్రజల ఆశలు, ఆకాంక్షలు అనుగుణంగానే రాష్ట్ర బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని, ప్రజాహిత అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వడం అర్షనీయమని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందిస్తూ విద్య, వైద్యం, గృహవసతి విద్యుత్ వంటి ప్రధాన అంశాలకు పెద్ద మొత్తంలో కేటాయింపులు జరిపారని అన్నారు. ప్రజా పాలన అందిస్తారని నమ్మకంతోనే ప్రజలు కాంగ్రెస్కు పట్టం కట్టారని ఆ నమ్మకానికి అనుగుణంగా కేటాయింపులు జరిపినప్పటికీ నిధుల విడుదలలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టి పి ఎస్ సి కి రూ.40 కోట్లు కేటాయించడం నిరుద్యోగులకు కొంత ఊరట కలిగించే అంశం అని అన్నారు. వ్యవసాయ రంగానికి మరిన్ని నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని, కేవలం రూ.19 వేల కోట్లతోనే రైతు భరోసా ఇతర రైతు సంక్షేమ కార్యక్రమాలు, సబ్సిడీలు ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీల అమలు మాత్రమే సర్వరోగ నివారణ కాదని, ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని అన్నారు. బడ్జెట్ లోని అంశాలు, ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టోని హామీలను అమలు చేసేందుకు కేంద్రం నుంచి రావాల్సిన అన్ని రకాల నిధులు, వాటాలు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు.

## ఇది ముమ్మాటికి ప్రజా బడ్జెట్

-టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.మద్ది శ్రీనివాస్ రెడ్డి

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిన ఓటు ఆన్ ఎకౌంటు బడ్జెట్ ముమ్మాటికి రాష్ట్రంలోనీ అన్ని వర్గాల ప్రజల కోసం ప్రవేశపెట్టిన ప్రజా బడ్జెట్ అని, టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డా. మద్ది శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. బీఆర్ యస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి రాష్ట్రాన్ని, ఆర్థికంగా 50 సంవత్సరాల వెనక్కి తీసుకువెళ్ళింది, రాష్ట్ర సంపద మొత్తాన్ని కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు పోగేసుకున్నారని అన్నారు. శనివారం అసెంబ్లీలో భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన ఓటాన్ ఎకౌంటు బడ్జెట్ ను ఈ సందర్భంగా మద్ది అభినందించారు.ఆరు గ్యారెంటీల అమలు కోసం 53,196 కోట్లు, పంచాయతి రాజ్ శాఖకు 40,080 కోట్లు, వైద్య రంగానికి 11,500 కోట్లు, గృహ జ్యోతి కీ 2418 కోట్లు కేటాయించి , కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉందని బడ్జెట్ లెక్కల ద్వారా చెప్పకనే చెప్పారన్నారు.ఈ బడ్జెట్ తెలంగాణ ప్రజల యొక్క ఆశలను, ఆశయాలను, ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో భాగంగా ప్రవేశపెట్టిన బడ్జెట్ అని 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. బడ్జెట్ లెక్కల ద్వారా ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి, మైనారిటీ, మహిళల అభివృద్ధికి కాంగ్రెస పార్టీ కట్టుబడి ఉందని అర్థం అయ్యిందని, నీటిపారుదల రంగం, విద్యా రంగం, వైద్య రంగం, విద్యుత్ రంగం, ఇలా అన్నీ రంగాలు బీఆర్ఎస్ పాలనలో ఆగమాగం అయ్యాయని, అన్నింటిని సరి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ మీద ఉందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని, బీఆర్ఎస్ ని ఈ రాష్ట్రంలో, దేశంలో నామరూపాలు లేకుండా చేసి, దేశంలో రాహుల్ గాంధీ ని,ష ప్రధానమంత్రిని చేయాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజానీకం పై ఉందని ఈ సందర్భంగా మద్ది అన్నారు.

## పాండురంగ ఆశ్రమం లో అఖండ హరే రామ నామ సప్తహము పాల్గొన్న కేసిరెడ్డిపల్లి గ్రామ భక్తులు



ప్రజా గొంతుక /బచ్చన్నపేట/ గజ్వేల్భావానందరాధాకృష్ణ

జయజయశ్రీ రుక్మిణీ పాండురంగాలోకకల్యాణార్థంపాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం100 కోట్లకు చేరుకున్నశుభ తరుణంలో శ్రీపాండురంగాశ్రమములో అద్భుతంగా జరుగుతున్నహరే రామ నామ సప్తహం లోస్వామి వారి అనుగ్రహంతో ఓవైపు 'నాదం' (భగవన్నామము)మరోవైపు 'సాదం'(మహా అన్నప్రసాదం) నిర్విరామంగా కొనసాగుతున్న సందర్భంగా మరికొక్క పాండురంగ ఆశ్రమం కార్యక్రమాలలో కేసిరెడ్డిపల్లి గ్రామభక్తులుపాల్గొన్నారు. 10/02/2024,శనివారంనామసప్తాహంలో

ఏడవ రోజు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి కృపను పొందగలరు అని తెలిపారు. మహేందర్ రెడ్డి ఐలయ్య మహారాజ్ నరసమ్మ రాధమ్మ తిరుపతి హరిప్రసాద్ పాల్గొన్నారు

## మరణించిన కుటుంబాలకు అండగా మేమున్నాం అంటున్న యువత చేయూత సభ్యులు



ప్రజా గొంతుక ప్రతినిధి,డిండి:

యువత చేయూత అనే నినాదంతో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విదంగా సహకరించాలన్న దృఢ సంకల్పం తో 18మంది సభ్యులతో గ్రూప్ ఏర్పడటం జరిగింది ఇటీవల వెన్ను వెంకటేశ్వర రావు,అన్నేపాక నాగరాజు చనిపోవడంతో వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చనిపోయిన కుటుంబ సబ్యులకి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.



## అన్ని వర్గాల ప్రజలు హర్షించే విధంగా రాష్ట్ర బడ్జెట్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల శోభన్



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలు హర్షించే విధంగా ఉందని, బడుగు, బలహీనవర్గాల వర్గాల ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తుల శోభన్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ సమావేశాలలోని 6 గ్యారంటీల అమలు, గిరిజన, దళిత, మైనారిటీ, బీసీ సంక్షేమం, గృహ నిర్మాణ, విద్య, వైద్య, వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, బడా పారిశ్రామికవేత్తలకు, భూస్వాములకు ఉపయోగపడే విధంగా బడ్జెట్ ఉండేదని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రజా పాలనను అందిస్తూ ప్రజా బడ్జెట్ను ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు.

## శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి పల్లకి సేవ



ప్రజా గొంతుక గద్వాల టౌన్.........

గద్వాల పట్టణ సమీపంలోని నది అగ్రహారం వద్ద గల శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. దేవాలయ నిర్వాహకులు ముందుగా పల్లకిని అలంకరించి శ్రీ దేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తుల ను పల్లకిపై ఉంచి సాంప్రదాయ బద్ధంగా, ఆచారంగా అలంకరించి పల్లకి సేవను ప్రారంభించారు. శ్రీ కళ్యాణ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి నది అగ్రహారం గ్రామ పురవీధుల మీదుగా ఈ పల్లకి సేవను నిర్వహించారు. ఈ పల్లకి సేవలో ఆలయం నిర్వాహకులతో పాటు మల్దకల్ మండల పరిధిలోని శేషంపల్లి గ్రామానికి చెందిన రంగారెడ్డి సరస్వతి దంపతులు పల్లకి సేవ నిర్వహణలో పాల్గొన్నారు. భక్తులు సాంప్రదాయ దుస్తులు ధరించి పూలు, పండ్లు, టెంకాయలు, పూలదండలు, ప్రసాదము తీసుకువచ్చి ఈ ఊరేగింపు ఉత్సవంలో పాల్గొన్నారు.స్వామి వారి ఈ పల్లకి సేవలో గద్వాల పట్టణ ప్రజలతోపాటు పరిసరి గ్రామాల భక్తులు కూడా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఈ పల్లకి సేవను కనులారా తిలకించారు.

ప్రజా గొంతుక

శనివారం 10 జనవరి 2024

# కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యతగా పనిచేయాలి

-జిల్లా ఎస్పీ రితిరాజ్ ప్రజా గొంతుక గద్వాల టౌన్..............

ఆయా పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు అయి కోర్టు లలో ట్రయల్స్ నడుస్తున్న కేసులలో నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచేందుకు కోర్టు డ్యూటీ అధికారులు బాధ్యత తో పని చేస్తూ ఆయా కోర్టు ల పబ్లిక్ ప్రాసిక్యూటర్, అధనపు పబ్లిక్ ప్రాసక్యూటర్ లతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ ఆదేశించారు.

ఆయా కేసులలో శిక్షల శాతాన్ని పెంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై జిల్లా ఎస్పీ రితి రాజ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు లైసనింగ్ అధికారులతో, కోర్టు డ్యూటీ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ ఎస్పీ మాట్లాడుతూ ఆయా కేసులలో సాక్షులను ఇన్ టైం లో బ్రీఫింగ్ చేసి కోర్టు లో ప్రొడ్యూస్ చేయడం ద్వారా నిందితులకు పడే శిక్షల శాతాన్ని పెంచాలని అందుకు ఆయా కోర్టు ల పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లతో సమన్వయం చేసుకుంటూ కోర్టు డ్యూటీ అధికారులు ముందుకెళ్లలని అన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ లో ప్రాపర్టీ రిజిస్టర్ మెయింటైన్ చేయలని, ప్రాపర్టీ నీ సీజ్ చేసే క్రమం లో ఎస్ఓపి నీ అనుసరించాలని అన్నారు. సమ్మన్స్ , వారెంట్ లు జారీ చేసినప్పుడు ఇన్ టైం లో రిపోర్ట్ ను మేజిస్ట్రేట్ కి పంపాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోర్టు డ్యూటీ అధికారులకు సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చేలా భాద్యతగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల పురోగతిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేస్తూ వాటి పరిష్కారానికి కృషి చేయాలని



కోరారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేసారు. ప్రస్తుతం కోర్టు డ్యూటీ అధికారులకు విధులలో ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎన్.రవి , ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్ట్ పిపి వినోద చారి , అధనపు జిల్లా సెషన్స్ కోర్ట్ పిపి త్రిపాఠి , ప్రిన్సిపల్ అసిస్టంట్ సెషన్స్ కోర్టు అదనపు పీపి లక్ష్మణ స్వామి , అదనపు అసిస్టంట్ సెషన్స్ కోర్టు అదనపు పీపి యుగెందర్ , కోర్టు లైసన్ అదికారులు ఎస్సై లు రమా దేవి, రషీద్, ఏ.ఎస్సై నర్సింహులు, కోర్టు డ్యూటీ అధికారులు, డిసిఆర్బి ఎస్ఐ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మక్క పల్లి సమ్మక్క జాతరకు ఎస్ఐ కి ఆహ్వానం..



రాజపేట ఫిబ్రవరి 10 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

తమకు కోరిన కోర్కెలు తీర్చిన సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నామని రాజాపేట మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన జాతర నిర్వాహకులు,సమ్మక్క సారక్క దేవతల ప్రతిష్టాపకులు వెంకటపురం ప్రేమలత బాలరాజు లు తెలిపారు. ఈనెల 21 నుండి 24 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ జాతర కు పోలీసుల అనుమతితో పాటుగా బందోబస్తు కల్పించాలని శనివారం రాజాపేట ఎస్ఐ సుధాకర్ రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది.

## జైభీమ్ ఆధ్వర్యంలో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం



రాజాపేట ఫిబ్రవరి 10 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మోత్కుపల్లి మైసమ్మ కుటుంబానికి శనివారం జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, జై భీమ్ యూత్ అధ్యక్షులు మోత్కుపల్లి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు భూపతి మహేష్, ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవీందర్, భూపతి బాలకిషన్ కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు మోత్కుపల్లి భానుచందర్, తాళ్లపల్లి సిద్ధులు, తాళ్లపల్లి శివాజీ, భూపతి సూర్య, తాళ్లపల్లి భరత్ కుమార్, సభ్యులు భూపతి మహేందర్, భూపతి దుర్గేష్, తాటికాయల సిద్ధులు, మోత్కుపల్లి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతికి ప్రభుత్వ గుర్తింపు హర్షణీయం



జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్/ ఫిబ్రవరి 10 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(కొత్తగూడెం ) తెలంగాణా బంజారాలు పూజించుకునే సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 15వ తేదీని సెలవు దినంగా ప్రకటించిందని ఇది గిరిజనులకు ఎంతో సంతోషకరమైన విషయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలోని అన్ని వర్గాలవారి అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ట్యాంక్ బండ్ పై సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో పాటు వచ్చే జయంతి నాటికి రాజధాని హైదరాబాద్లో మహరాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామనే హామీ కూడా ప్రభుత్వ పెద్దల పరిశీలనలో ఉందని లాల్ సింగ్ నాయక్ వివరించారు. గత ప్రభుత్వం గిరిజనులకు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేదని ఆరోపించారు. తండాలను గ్రామపంచాయతీలుగా చేస్తున్నామని గొప్పలు చెప్పి ఎలాంటి మౌలిక సదుపాయాలు, వనరులు సమకూర్చకపోవడం విచారకరమని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో గిరిజనుల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించి ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలన్న ఆశయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా నెరవేరిందని అన్నారు. అదేవిధంగా గిరిజనులకు సంబంధించి తీసుకోవాల్సిన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై గిరిజనులు ఆసక్తిగా వేచి చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గిరిజనులకు సమ న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం సేవలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి గిరిజనుల తరఫున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంఛార్జి జన్మదిన వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను మధిర లోని కేవిఆర్ హాస్పిటల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు స్థానిక నాయకులతో కలిసి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దయాకర్ రెడ్డి అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు వర్ధిల్లాలి అని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామ నాయకులు పొంగులేటి శ్రీనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర లో అధికారులు అందుబాటులో ఉండాలి :ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు: జాతర లో అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మేడారం లోని ఐటిడిఏ క్యాప్ ఆఫీస్ లో ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు. జాతరకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంది కాబట్టి వారికి ముఖ్యంగా మూత్రశాలలు , నీళ్ళ సౌకర్యం నిరంతరం ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చిలకలగుట్టను సందర్శించారు. జాతర సమయంలో చిలకల గుట్ట పరిసర ప్రాంతాలలో రద్దీ , అమ్మవారిని తీసుకువచ్చే సమయం లో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి , ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు, దేవాదాయ శాఖ అధికారి రాజేందర్ , సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ , పూజారులు సంఘం అధ్యక్షుడు జగ్గారావు , స్థానిక ఎమ్మార్వో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాయపల్లి గ్రామానికి ఆర్థిక సహాయం అందజేసిన జిఎంఆర్

భూత్పూర్ (ప్రజా గొంతుక) వికె



భూత్పూర్ మున్సిపాలిటీ లోని సిద్ధాయపల్లి డబుల్ బెడ్రూం దగ్గర ట్రాన్స్ఫార్మర్ మరియు బోర్ సమస్య వలన ప్రజలకి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది , ఇట్టి సమస్యని దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి 2 రోజులలోనే 5 లక్షల రూపాయల చెక్కు ని విడుదల చేయడం జరిగింది. సమస్య పై సానుకూలంగా స్పందించి పరిష్కరించిన ఎమ్మెల్యేకి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు లిక్కి నవీన్ గౌడ్ , సీనియర్ నాయకులు నరేందర్ , ఆనంద్, పవన్, పద్మయ్య , శ్రీను, సిద్ధాయపల్లి రమేష్ , శ్రీకాంత్, మహేష్ , వెంకటేష్, తులసిరామ్ , కార్యకర్తలు,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజా పాలన,ప్రజా ప్రభుత్వం పనితీరుకు నిదర్శనం బడ్జెట్ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పెద్దవంగర, ఫిబ్రవరి 10(ప్రజా గొంతుక )



రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రజల ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం లెక్కా దుబారా ఖర్చులకు,డాంభికాలకు వెళ్లకుండా వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టిందని తెలిపారు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తం 2,75,891 కోట్లుతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని చెప్పారు. బడ్జెట్‌లో సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసింది. ఆరు గ్యారంటీల అమలులో భాగంగా బడ్జెట్‌లో ఆయా రంగాలకు పెద్ద పీఠ వేశారని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలకు బడ్జెట్‌లో 20 శాతానికి పైగా అంటే 53,196 కోట్ల నిధులు కేటాయించిందని సంతోషం వ్యక్తం చేశారు.

## చిన్న మేడారం లో భక్తులకు ఉచిత దర్శనం కల్పించాలి

రాజాపేట, ఫిబ్రవరి 10 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

మండలంలోని చిన్న మేడారం కు వచ్చే భక్తులకు ఉచిత దర్శనం కల్పించాలని పలువురు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ గద్దెల వద్దకు వెళ్లి అమ్మవార్ల దర్శనం చేసుకోవాలంటే ప్రతి ఒక్కరు డబ్బులు చెల్లించాలనే విధానం సరైంది కాదని అభిప్రాయం వెలిబుచ్చారు. మాస్ జాతర కావడంతో పేద, సామాన్యులు జాతరకు అధిక సంఖ్యలో వస్తారని సెంటిమెంటును నిర్వాహకులు క్యాష్ చేసుకోవద్దని కోరారు. మొక్కుల సందర్భంగా బెల్లం, తలనీలాలు ఇతర మొక్కు వస్తువులు సరైన ధరకే విక్రయించేలా నిర్వాహకులు కార్యాలచరణ రూపొందించుకోవాలని అన్నారు. మహిళలు యువతులు అధికంగా వచ్చే ఈ జాతరకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. జాతరను నిర్వాహకులు వ్యాపారంగా చూడవద్దని కోరారు. అందుకోసం అనుబంధ అధికారులు చొరవ చూపాలని డబ్బుల పేరుతో తమకు శఠగోపం పెట్టొద్దని భక్తులు కోరారు. లేని పక్షంలో అధికారులపై తమకు అనుమానం వస్తుందని భక్తులు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు.

## ముదిరాజు లను బీసీ ఏ లో చేర్చాలి

## ముదిరాజ్ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు నీలం సైదులు



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు:

ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ లో చేర్చాలని ముదిరాజ్ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు నీలం సైదులు అన్నారు. శనివారం కొప్పోల్ సెంటర్ లో పోస్ట్ కార్డ్ ఉద్యమం ప్రారంభించిన ఆయన మీడియాతో మాట్లాడారు. ముదిరాజు ల ఆర్థిక స్థితి గతులను అర్థం చేసుకొని సీఎం రేవంత్ రెడ్డి తమ కులాన్ని బీసీ ఏ లో చేర్చాలని ఆయన అన్నారు. ముదిరాజుల హక్కుల కోసం కొట్లాడిన పండగ సాయన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, ఆయన జయంతి వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బైరవోనీ నగేష్ , వెంకటయ్య ,కొత్త సత్తయ్య, బిక్షం, కొత్త నరేందర్, సాయి,తుటిపల్లి యాదయ్య, శ్రీను, హరి, మల్లయ్య ,ఎడ్ల గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సిలిండర్ వివరాలను పక్కాగా సేకరించండి



- దేవరకద్ర ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్

దేవరకద్ర (ప్రజా గొంతుక)వికె

ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ వివరాలను పక్కాగా సేకరించాలని దేవరకద్ర ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్, ఈవో సీత్య నాయక్ సూచించారు. శనివారం దేవరకద్ర పట్టణంలో అంగన్వాడీ కార్యకర్తలు సేకరిస్తున్న వివరాలను పరిశీలించారు. అంగన్వాడి కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి తప్పనిసరిగా సిలిండర్ వివరాలను సేకరించాలని తెలిపారు. సిలిండర్ వివరాలను సేకరించేటప్పుడు గ్యాస్ బుక్కు,ఆధార్ కార్డు వంటి వివరాలను తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

. ప్రజా గొంతుక గద్వాల టౌన్........



.... ఐదవ శక్తిపీఠం, దక్షిణ కాశీ, శ్రీశైల పశ్చిమ ద్వారము అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ కార్యక్రమములలో భాగంగా శ్రీ స్వామివారి ఆనతి స్వీకరణ, యాగశాల ప్రవేశము, మహా గణపతి పూజ, పుణ్యాహ వచనం, రుత్విక్ వరణము, మహా కలశ స్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ధ్వజారోహణము కార్యక్రమంలో ఎమ్మెల్యే విజయుడు, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఆర్ .పురేందర్ కుమార్, ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య, ధర్మకర్తలు, పూజారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కొందరు భక్తులు పూజాది కార్యక్రమాల లలో పాల్గొన్నారు. అలంపూర్ ప్రాంత భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి, శ్రీ జోగులాంబ అమ్మవార్ల దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పూజాధి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో కనులారా తిలకించారు.

# హార్డ్ వర్క్ ద్వారనే విద్యార్థులు ఉన్నత స్థానాలను చేరుకోగలరు





–జిల్లా ఎస్పీ రితిరాజ్–

ప్రజా గొంతుక గద్వాల టౌన్............

కష్టపడి పనిచేసే తత్వమే విజయాలకు ప్రధాన మూలం అని, ఏలాంటి ఇబ్బంది వచ్చినా తమ లక్ష్యంగా కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో వదిలిపెట్టకుండ ఆత్మవిశ్వాసం తో ముందుకెళ్లాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ విద్యార్థినులకు సూచించారు.

ఈ రోజు జిల్లా ఎస్పీ గారు జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ను సందర్శించి విద్యార్థినీలకు చదువులో రాణించేందుకు, ఉన్నత లక్ష్యాలను ఛేదించేందుకు అనుసరించాల్సిన విధానంపై మరియు మహిళలు వేధింపుల నుండి బయట పడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై విద్యార్థులతో ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితం లో ఉన్నత విజయాలను అందుకోవడానికి హార్డ్ వర్క్ యే ప్రధాన మూలం అని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయకుండ ఆత్మవిశ్వాసం తో ముందుకెళ్లాలని అన్నారు. ఒక సారి చేసిన మిస్టేక్ ను మళ్లీ చేయవద్దని, ఇతరులతో తమను తాము ఎప్పుడూ కూడ దేనిలోనూ పోల్చుకోవద్దని సూచించారు.

ప్రతి కుటుంబానికి మూల స్తంభం మహిళ నే అని, మహిళలు తము చేసే మంచిపని ఎలాంటిది అయిన అవమానంగా భావించకూడదు అని, ఉన్నతంగా ఆలోచించాలని , తమ చుట్టు మంచి ఆలోచనలను నిర్మించుకోవాలని అన్నారు.

మహిళలు వేధింపుల నుండి బయట పడేందుకు ధైర్యంగా ముందుకు వెళ్ళడమే మార్గం అని అన్నారు, విద్యార్థినిలు ప్రజల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గానీ, టీచర్స్ కు గానీ తెలియజేయాలని , ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలని , తమ చుట్టూ ఉండే వారిలో మంచి స్నేహితులను ఎంపిక చేసుకోవాలని అన్నారు.

పరీక్షలలో మార్కులు తక్కువ, మధ్యస్థంగా వచ్చిన ఎవరు బాధపడనవసరం లేదని, గొప్ప గొప్ప స్థాయికి వచ్చినా వారంతా యావరేజ స్టూడెంట్స్ యే నన్న విషయాన్ని గుర్తించాలని అన్నారు. విద్యార్థినిలు తమలో ఉన్న లోపాలను కనిపెట్టగలిగితే విజయం సాధించినట్లే నని అన్నారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రంగా ఎదిగినప్పుడే కుటుంబానికి, సమాజానికి ఏదైనా చేయగలరని అన్నారు. అనంతరం విద్యార్థినిలు బాగా చదివేందుకు, ఉన్నత లక్ష్యాలను చేరేందుకు సలహాలు , ఎస్పీ మేడమ్ గారు ఏవిధంగా సక్సెస్ అయ్యారో తెలుపవలసిందిగా కోరగా ఎస్పీ గారు వారికి పలు సూచనలు చేసి విద్యార్థిని దశలో ఎదుర్కొన్న అనుభవాలను, విజయం సాధించేందుకు అనుసరించాల్సిన విధానం ను తెలియజేశారు. విద్యార్థినిలు, మహిళలు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యల పై పలు సందేహాలను ఎస్పీ ని అడుగగా వాటిని ఎస్పీ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కి విద్యార్థులు స్వాగతం పలుకుతూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు .

ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహీరుద్దీన్ గారు,ఉపాద్యాయులు రాజన%శీ%దం, జానకి రాములు, విజయేశ్వరి, 800 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల వార్షికోత్సవం




ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

మహాత్మాబాపూలే గురుకులాలు విద్యార్థుల భవిస్యత్తుకు బంగారు బాటలు వేస్తాయనీ ,విద్యార్థుల భవిష్యత్తుకు పాఠశాలలోనే పునాది పడుతుందని మహాత్మ జ్యోతిబాపూలే సి ఓ ఈ వీరభద్రం అన్నారు. శనివారం కొత్తగూడెం పరిధిలోని మహాత్మ జ్యోతిబాపూల్ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమాలు పాఠశాల ప్రిన్సిపాల్ ఈ స్వప్న ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మహాత్మ జ్యోతిబాపూలే సి ఓ ఈ వీరభద్రం ,ప్రిన్సిపల్ స్పెషల్ ఆఫీసర్ విద్యాసాగర్,ముఖ్య అతిథిగా పాల్గొని ఈ పి టి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఎం పద్మ అరునావతీ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంజేపీటి సి ఓ వీరభద్రం మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు మొదటి మెట్టు పాఠశాల అని గురుకుల పాఠశాలలో చదువుతున్న ఎంతో మంది పూర్వ విద్యార్థులు నేడు గొప్ప ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు అన్నారు.విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకొని అత్యున్నత శిఖరాలు చేరుకోవాలని ప్రిన్సిపల్ స్వప్న అన్నారు.

## రాష్ట్రస్థాయి ఇన్స్ ఫైర్ పోటీకి ఎంపికైన బుగ్గ భార్గవి



రాజాపేట, ఫిబ్రవరి 10 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:

రాజపేట మండలం పారుపల్లి గ్రామానికి చెందిన బుగ్గ భార్గవి రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డు పోటీకి ఎంపికయ్యారు. శనివారం డీఈవో నారాయణరెడ్డి ఉత్తర్వులను వివరించారు. పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదవ తరగతి చదివిన బుగ్గ భార్గవి జిల్లా స్థాయి ఇన్స్పైర్ అవార్డు పోటీకి పాల్గొనగా "ఆవు పేడను ఎత్తేసే పరికరం" యూనిట్ ను గైడ్ టీచర్ బుస్స రమేష్ వ్యవహరించారు. రాష్ట్రస్థాయి ఇన్స్పైర్ అవార్డుకు ఎంపిక కావడం పట్ల బుగ్గ భార్గవి ని ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న రాజపేట కళాశాలలో కళాశాల యాజమాన్యం ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, లెక్చరర్ల బృందం, తోటి విద్యార్థులు శాలువలతో సత్కరించి మిఠాయిని అందజేసి పుష్పగుచ్చం అందించారు. ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుత పారుపల్లి ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్,ఉపాధ్యాయ బృందం బుగ్గ భార్గవిని ప్రత్యేకంగా అభినందించారు. రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ ఇతర జర్నలిస్టులు, చీర మహిపాల్, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్ కుమార్, అన్ని పార్టీల నాయకులు ఉద్యోగులు అభినందించారు.

# గ్రామాలన్నీ కాంగ్రెస్ కు కంచుకోట చేస్తాం...!





**-గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏకగ్రీవ ఎన్నికలు**

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జనగామ డిసిసి జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఇటికలపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా,మ్యకకిష్టయ్య ఉపాధ్యక్షునిగా దూదిపాల రాజురెడ్డి, ఎండి మౌలానా, ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల రాజు, యూత్ అధ్యక్షునిగా బొట్టు అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడిగా భైరగొని వెంకటేష్, అరుకాల రక్షన్, మరియు నక్కవానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా, బోడపట్ల ఐలయ్య, ఉపాధ్యక్షునిగా గోదల బాబు, బొట్టు సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా కోయడ శ్రీనివాస్, కార్యదర్శిగా గోదాముల పరశు రాములు, తదితలను ఎన్నుకోబడ్డారు అనంతరం ఎన్నుకోబడ్డ సభ్యులు మాట్లాడుతూ, మండల సభ్యులకు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ యొక్క పదవితో మరింత బాధ్యత పెరిగిందని కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలోఅల్వాల ఎల్లయ్య,

నిడిగొండ శ్రీనివాస్, బాలకిషన్ గౌడ్,నూకల బాల్రెడ్డి, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, వంచ వెంకటరెడ్డి, పరశురాములు,చెరుకూరి శ్రీనివాస్, జంగిటి నరేష్, గాలి కృష్ణ, ఈదులకంటి,వెంకటరెడ్డి, జ్యోతి భాస్కర్, హరిబాబు గౌడ్, ఎద్దు హరీష్, క్రాంతి కుమార్, మహాత్మ చారి తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

**నారాయణపూర్ గ్రామంలో కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో కాంగ్రెస్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా పరిదే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బండ్ల ఉప చారీ, జంగిటి సుధాకర్, కొండరాజు పరుశరాములు, మాసాపేట అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా,కొంచి పరుశరాములు, కార్యదర్శులుగా పరిధి శ్రీకాంత్,






ఇండ్ల రాములు, కోశాధికారిగా, పుచ్చుల కనకయ్య, కార్యవర్గ సభ్యులు బంటు మల్లయ్య, స్వామి మల్లయ్య, పొన్నబోయిన బిక్షపతి, మాసాపేట వేణుగోపాల్ రెడ్డి, గొల్ల గాలయ్య, గడ్డమీది నరసింహులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, బంటు కర్ణాకర్, ఉపాధ్యక్షునిగా నీలం కర్ణాకర్ రెడ్డి, గ్రామ మహిళ అధ్యక్షురాలుగా, పొన్నబోయిన అరుణ, ఉపాధ్యక్షురాలుగా జంగా లక్ష్మి గా ఎన్నుకోబడ్డారు, అనంతరం వారు మాట్లాడుతూ మా ఎన్నికల సహకరించిన మండల కమిటీకి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు కృషి చేస్తామని రాబోయే ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు



## బుర్ర ఐలయ్య గౌడ్ కుటుంబానికి అండగా నిలిచి 10 వేల రూపాయలు సహాయం అందించిన గౌడ సంఘం నాయకులు ప్రభుత్వం తక్షణమే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలి: గౌడ సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్.



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు/ప్రతినిధి:కె అనిల్ కుమార్.

ములుగు మండలం పత్తిపల్లి గ్రామానికి చెందిన బుర్ర ఐలయ్య గౌడ్ గత నెల 31 న తన విధి నిర్వహణలో భాగంగా తాటి చెట్టు ఎక్కుచుండగా ప్రమాదావశాత్తు చెట్టు పై నుండి పడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. ఈరోజు దశ దిన కర్మల కార్యక్రమానికి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి.. జిల్లా కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ లు ఐలయ్య గౌడ్ కుటుంబ సభ్యులను ఓదార్చి గౌడ బంధువుల ద్వారా సేకరించిన 10 వేల రూపాయలు అందిచడం జరిగింది. ఈ సందర్భంగా రవిగౌడ్. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే ఐలయ్య గౌడ్ కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. అలాగే టాడి కార్పొరేషన్ కూడా దరఖాస్తు చేయడం జరిగిందని తక్షణమే టాడి కార్పొరేషన్ వారు కూడ తక్షణసహాయం అందించాలని కోరారు.ప్రమాదాలు జరుగకుండా వృత్తి చేస్తున్నా గీత కార్మికుల కు అందరికి సెప్టి మోకులు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం కు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కేజీ కేఎస్ నుండి ఉద్యమ అభినందనలు తెలుపు తున్నట్లు రవిగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో గౌడ ఉద్యోగులు, సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి తిప్పని కృష్ణ గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని మొండయ్య గౌడ్,గౌడ సంఘాల ఐక్య వేదిక నాయకులు ముంజాల బిక్షపతి గౌడ్. జనగాం శ్రీనివాస్ గౌడ్. గుండెబోయిన సంతోష్ గౌడ్. బుర్ర విరస్వామి గౌడ్.వలుగుల ప్రభాకర్ గౌడ్. బత్తిని సత్యనారాయణ గౌడ్ గట్లకని పర్తి ఎంపీటీసీ. కుటుంబ సభ్యులు బుర్ర శ్రీనివాస్ గౌడ్. బుర్ర అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ మెట్ట పరిశోధన

## సంస్థ(క్రీడ) హైదరాబాద్ వారి ఆధ్వర్యములో కిసాన్ మేల






ప్రజాగొంతుక : ఫిబ్రవరి 10: కోటపల్లి

కోటపల్లి మండలంలోని, అలుగామ గ్రామంలో శనివారం, భారతీయ మెట్ట పరిశోధన సంస్థ(క్రీడ) హైదరాబాద్ వారి ఆధ్వర్యములో, రైతుల అభివృద్ధికి ఎస్ సి సబ్ ప్లాన్ లో భాగంగా, కిసాన్ మేల కార్యక్రమము నిర్వహించారు.

దీనిలో భాగంగా రైతుల అభివృద్ధికి ఎస్ సి సబ్ ప్లాన్ లో భాగంగా భారత ప్రభుత్వము అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. మండలంలోని రైతులకు విత్తనాలు, టార్పాలిన్ లు, స్ప్రేయర్ లు, మెషినరీ, సాంకేతిక పరిజ్ఞానాన్ని, రైతులకు ట్రైనింగ్ లు, ఎస్ సి రైతులకు గత నాలుగు సవత్సరాలుగా టైం టు టైం తెలియజేస్తున్నామన్నారు. ఎస్ సి రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నాము .ఎస్ సి రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలియచేశారు. వ్యవసాయం లో శాస్త్ర పరిజ్ఞానాన్ని ఉపయోగించటము లో భాగంగా వ్యవసాయం లో రసాయనాలు,కలుపు మందులు,పురుగు మందులు, తెగులు మందులు ఎట్లా పిచికారి చేసుకోవాలి దీని వలన సమయము, నీరు,రసాయన మందు ,మందే వాడే నాణ్యత డ్రోన్ ల ద్వారా చేయవచ్చునని ఐదు నిమిషాల్లో ఒక ఎకరం స్ప్రే చేసుకోవచ్చు అని, అల్లగే రైతు గ్రూప్ లకు సబ్సిడీ పైన అందుబాటులో ఉంటాయి అని తెలియచేశారు. రైతులు ఇంక ఆసక్తి ఉన్న పరిజ్ఞానము కానీ ఇతర వ్యవసాయ అవసరాలు లేదా మెషినరీ కూడా ఎస్ సి రైతుల అభివృద్ధికి ఇస్తాము అని తెలియచేశారు...

ఆసక్తి ఉన్న రైతులకి పరిజ్ఞానము కానీ ఇతర వ్యవసాయ అవసరాలు లేదా మెషినరీ కూడా ఎస్ సి రైతుల అభివృద్ధికి ఇస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డా!!వి కే సింగ్ డైరెక్టర్ ఐ సి ఎ ఆర్ - క్రీడ, హైదరాబాద్, డా.ఎస్ ఎస్ బల్లోలి ప్రిన్సిపాల్ సైంటిస్ట్ సాయిల్ సైన్స్, డా.కే ఎస్ రెడ్డి(ప్రిన్సిపాల్ సైంటిస్ట్), డా.శ్రీదేవి శంకర్(ప్రిన్సిపాల్ సైంటిస్ట్), డా. టి.వి ప్రసాద్నోడల్ అధికారి, డా.జి.వెంకటేష్ ప్రిన్సిపల్ సైంటిస్ట్, డా. విశా కుమారి(సీనియర్ సైంటిస్ట్), డా. అన్షిద సైంటిస్ట్, డా.ఆశిష్ సైంటిస్ట్, నూరు మూర్తి, ఏ ఓ మహేందర్ ఎస్ సి రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేద ప్రజలకు అందిస్తాం కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్

భువనగిరి ఫిబ్రవరి 10 ప్రజా గొంతుక న్యూస్ భువనగిరి జిల్లా ప్రతినిధి:



భువనగిరి పట్టణ 23వ వార్డులో కమ్యూనిటీ హాల్ వద్ద తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా ఫిబ్రవరి నెలలో మరో రెండు గ్యారెంటీలు గృహ జ్యోతి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహా లక్ష్మి పథకం 500 గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు పరుస్తామని చెప్పడంతో విద్యుత్ అధికారులుతో, మున్సిపల్ అధికారులతో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో క్యాంప్ ఏర్పాటు చేసి వార్డు ప్రజలతో రెండు పథకాలు కావాల్సిన కరెంట్ మీటర్ రీడర్ రీడింగ్ బిల్, గ్యాస్ సిలిండర్ సంబంధించిన సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను ప్రజలతో అధికారులకు ఇప్పించడం జరిగింది ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలలో భాగంగా 6 గ్యారంటీ పథకాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేయడం జరిగింది అలాగే ఈనెల ఫిబ్రవరిలో మరో రెండు పథకాలను మహాలక్ష్మి పథకంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా అందించడం కోసం పేద ప్రజల నుండి అధికారులు ఇంటింటా తిరుగుతూ దరఖాస్తులు తీసుకోవడం హర్షనీయం అన్నారు,అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు అందిస్తామని రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అండగా ఉన్నారో అదేవిధంగా రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు హరి సింగ్,రమణి మేడం,మున్సిపల్ అధికారులు పొట్ట శ్రీనివాస్ వార్డు నాయకులు గోపే బాబు బర్రె క్రాంతి కోళ్ల విశ్వనాథం భూశపాక యాదగిరి బర్రె వెంకటేష్ నరేష్ మల్లేష్ ప్రభాకర్ సాయి ఈశ్వరమ్మ లక్ష్మి అండాలు మమత హేమలత సువర్ణ తదితరులు పాల్గొనడం జరిగింది



## వీఆర్ఏల సమస్యల అధ్యయనానికి కమిటీ -వీఆర్ఏల సమస్యల అధ్యయనానికి కమిటీ%- వీలైనంత త్వరలో నివేదిక : రెవెన్యూ శాఖ

హైదరాబాద్:

గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) నియామకానికి సంబంధించి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. నెల రోజుల క్రితం రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వీఆర్ఏలకు ఇచ్చిన హామీ మేరకు సర్కార్ ముందడుగు వేసింది. వీఆర్ఏ నియామకం, ఇతర సమస్యల అధ్యయనానికి కమిటీ వేస్తూ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీల్ మిట్టల్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సీసీఎల్ఏ కార్యదర్శి నేతృత్వంలో రెవెన్యూ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జీఏడీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. వీఆర్ఏ వ్యవస్థ పునరుద్ధరణ, ఇతర విభాగాల్లో సర్వీసులు, చట్టపరిమితి, న్యాయవివాదాలు తదితర అంశాలను ఈ కమిటీ పరిశీలించనుంది. ఈ కమిటీ వీఆర్ఏల అంశంపై వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

## హామీల అమలు ప్రస్తావనేది? ఆశావర్కర్ల హామీలను విస్మరించిన సర్కారు - కళ్యాణలక్ష్మికి తులం బంగారం మరిచారు - తీవ్ర నిరాశ పరిచిన మధ్యంతర బడ్జెట్ : కవిత




హైదరాబాద్:

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రస్తావన మధ్యంతర బడ్జెట్‌లో లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. శనివారం శాసన మండలి ఆవరణలో మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేమ్ ఛేంజింగ్ గవర్నమెంటే తప్ప%%గేమ్ ఛేంజింగ్ ప్రభుత్వమనేది కాదని ఎద్దేవా చేశారు. ఆ ప్రభుత్వం పాత పేర్లను మార్చి కొత్త పేర్లు పెడతామంటున్నదే తప్ప.. ప్రగతి గేర్లను మార్చడం లేదని విమర్శించారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరిట ఆడబిడ్డల వివాహాలకు కేసీఆర్ ప్రభుత్వం రూ.లక్ష చొప్పున అందించేదని గుర్తుచేశారు. దానికి అదనంగా తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. బడ్జెట్‌లో దానికి నిధులు కేటాయించకపోవడమే కాకుండా.. కనీసం ప్రస్తావించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆశా వర్కర్ల జీతాలను రూ.18 వేలకు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని హామీ ఇచ్చినా బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. దీనిపై ప్రభుత్వం తన చిత్తశుద్ధిని బడ్జెట్ ద్వారా నిరూపించుకోలేకపోయిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్ దారి చూపిస్తుందని భావించామనీ, కానీ అన్ని వర్గాలను మధ్యంతర బడ్జెట్ నిరాశపరిచిందని తెలిపారు. కేటాయింపులు ముఖ్యం కాదనీ, ప్రభుత్వ దృక్పథాన్ని ఈ బడ్జెట్ సూచిస్తున్నదని చెప్పారు.